# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త


శుక్రవారం 04, జులై 2025 | 16 పేజీలు




## ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి హెడ్ క్వార్టర్ అభివృద్ధి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

16వ పేజీలో...



# విద్యుత్ ప్రమాదాల నివారణకు.. చర్యలు

- సిమెంటు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత
- వానాకాలం జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు
- ముగిసిన విద్యుత్ భద్రతా వారోత్సవాలు

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదాల విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ వినియోగంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమాత్రం అప్రమత్తంగా ఉన్న ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంటుంది. ప్రతి రోజు ఎక్కడో ఒకచోట విద్యుత్తు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నివారణ విషయంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు తగిన సూచనలు, సలహాలు అందజేస్తున్నారు. అయినప్పటికీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా వానాకాలంలో ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వ్యవసాయదారులు బోర్లు, బావుల వద్ద విద్యుత్ మోటార్లను ఆన్ చేసేటప్పుడు, ఆఫ్ చేసే ముందు జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలం వ్యవసాయ భూములలో విద్యుత్తు నియంత్రికలు ఫూజులు మార్చేటప్పుడు, ఏబి స్విచ్ లు ఆపరేట్ చేయటము విద్యుత్ తీగలను సరి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. వ్యవసాయ బావుల వద్ద, బోర్ల వద్ద విద్యుత్తు మోటార్లు, స్టార్టర్లు ఆన్, ఆఫ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

2 లో..



# వరద ఉధృతి అంచనాలను.. సమర్థవంతంగా అందించాలి

- మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం
- 3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి
- విపత్తుల సన్నద్ధతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16 లో..



16వ పేజీలో...

# భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనో వికాసం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 3 – ప్రభాతవార్త:

భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నిర్వహణ విధానాలు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం కేంద్రంలో శిక్షణ పొందుతున్న

# విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాలకు తడవకుండా చూసుకోవాలి. లేనిపక్షంలో విద్యుత్ ప్రమాదాలకు గురికావాల్సి వస్తుంది. ప్రాణాల మీదికి రాకుండా చూసుకోవాలి. పశువులు, మేకలు, గొర్రెలు ట్రాన్స్ఫార్మర్ల వద్ద మేత మేసేటప్పుడు ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలి. చాలాచోట్ల విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లకు చుట్టూ ఫెన్సింగ్ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల రహదారుల పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నిస్తే పెన్సింగ్ సంబంధించి మెటీరియల్ ప్రభుత్వము సరఫరా చేయడం లేదని సమాధానం ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం వేసవికాలంలో మేతమేసేందుకు వ్యవసాయ భూముల్లోకి వెళ్లిన పశువులు, మేకలు, గొర్రెలు పలుచోట్ల ప్రమాదాల బారిన పడుతున్నాయి. దీంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్కువ చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఫెన్సింగ్ లేకుండానే దర్శనమిస్తున్నాయి. అధికారులు కూడా ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ప్రజలను చైతన్యపరిచేందుకుగాను విద్యుత్ ప్రమాదాల నివారణకు గాను గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. జూన్ 26 నుంచి జులై రెండు వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యుత్ విషయంలో ఎలా మెలగాలో తెలియజేశారు. ప్రమాదాల బారిన పడకుండా ఉండేలా సూచనలు ఇచ్చారు. విద్యుత్ భద్రత వారోత్సవాల్లో వారందరికీ గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులు సదస్సులు నిర్వహించి ప్రమాదాల నివారణకై సూచనలు సలహాలు ఇచ్చారు. గృహాలలో విద్యుత్ వినియోగంలో పాటించాల్సిన విధానాలను తెలియజేశారు. చాలా చోట్ల కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గృహాల్లో మొబైల్ ఫోన్స్ కు ఛార్జింగ్ పెట్టేటప్పుడు కూలర్లు, ఫ్రిజ్జులు ఆన్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. ఇనుప స్తంభాలను ముట్టుకోకూడదు. విద్యుత్ శాఖ అధికారులు చాలా చోట్ల సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇనుప స్తంభాల స్థానంలో సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేసి ప్రజలు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు గృహాల్లోని టీవీలు, ఫ్రిజ్లు స్విచ్ బంద్ చేసుకోవాలి. అవసరమైతే ప్లగ్స్ కూడా తీసివేయాలి.

విద్యుత్ తీగల కు తగులుతున్న చెట్లను కూడా తాకకూడదు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అధికారులు విద్యుత్ భద్రత వారోత్సవాల్లో ఎన్నో సూచనలు సలహాలు ప్రజలకు ఇచ్చారు. ప్రతి సంవత్సరం విద్యుత్ వినియోగం వ్యవసాయ, పారిశ్రామిక, గృహ సంబంధమైన విద్యుత్ కనెక్షన్ల సంఖ్య అధికమైంది. విద్యుత్ కనెక్షన్ల పెరుగుదలకు అనుగుణంగా తరచుగా ప్రమాదాలు కూడా చోటు విద్యుత్తు లేని గృహము లేదు.

గృహజ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత 200 యూనిట్లు లోపు విద్యుత్తు వాడుకున్న వారికి జీరో బిల్స్ వస్తున్నాయి. దీంతో విద్యుత్ కనెక్షన్ల సంఖ్య కూడా పెరుగుతుంది. భూములు సాగు చేసేందుకు గాను నీటి వనరులు లేకపోవడంతో ఎక్కువ శాతం మంది రైతులు బోర్లు, బావులు నిర్మిస్తున్నారు.

దీంతో కొత్తగా విద్యుత్ కనెక్షన్లు తీసుకొని బోర్లు బావులకు ఏర్పాటు చేసుకొని నీటిని ఈ క్రమంలో విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరిగింది. వర్షాకాలంలో విద్యుత్ వినియోగ విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండక తప్పదు.

# ఉపాధ్యాయులపైనే ప్రతీ విద్యార్థి భవిష్యత్

**- పక్కాగా కార్యాచరణ చేపట్టాలి**

**- విద్యార్థుల ఉన్నతికై నిరంతర సమీక్షలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రతీ విద్యార్థి భవిష్యత్ ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడిబాట నమోదు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణి, అకాడమీక్ క్యాలెండర్, పదవ తరగతి అయిపోయిన విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో చేరడం, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష లకై ముందస్తు కార్యాచరణ తదితర అంశాలమీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిఈఓ లతో కలిసి ఎమ్.ఈ.ఓ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రతీ విద్యార్థి భవిష్యత్ ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉన్నదన్నారు. విద్యార్థులు ప్రతీరోజూ పాఠశాలకు వచ్చేలా రెగ్యులర్‌గా మనటరింగ్ చేసి.. ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారుటీచర్స్ ల అటెండెన్స్ కి సంబందించి ప్రతీరోజూ నివేదిక సమర్పించాలన్నారు. అత్యవసరం ఉంటేనే టీచర్‌లు లీవ్ పెట్టాలని, పాఠ్యంశాల బోధనకి ఇబ్బంది కలగకుండ లీవ్ మేనేజ్మెంట్ చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని స్పష్టం చేశారు. అలాగే ఏ విద్యార్థి సీజనల్ వ్యాధులు బారిన పడకుండా శానిటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతీస్కూల్ పరిశుభ్రంగా ఉండాలన్నారుకిచెన్ రూమ్ కూడా నీట్‌గా ఉండాలని.. వంటకి ఉపయోగించే నీరు శుభ్రంగా ఉండాలన్నారు. కొత్తగా అడ్మిషన్ గా తీసుకున్న విద్యార్థులు ముందు బెంచ్ లో కూర్చునేలా చేయాలనీ.. తితీది క్యాటగిరి ని పాటించాలన్నారు పదవ తరగతి విద్యార్థి ఇంటర్మీడియట్ లో చేరేలా మనటారింగ్ చేయాలన్నారు. ఈనెల 10వ తేదీలోపు ఏ విద్యార్థి ఏకాలేజ్‌లో జాయిన్ అయ్యారో.. దానికి సంబందించిన నివేదిక ఇవ్వాలన్నారు అలాగే పదవ తరగతి పరీక్ష లకై ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పాఠశాలస్థాయి నుంచే కేరిర్ గైడన్స్ ఉండాలని బాలికలకి, బాలురలకు క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సాహం ఇవ్వాలన్నారు ప్రతీ పాఠశాలలో కనీసం 3సోక్ పిట్స్ నిర్మించాలన్నా రు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలో మొక్కలను నాటాలన్నారు. నషాముక్త భారత్ భాగంగా హైస్కూల్ విద్యార్థుల మీద ఫోకస్ పెట్టాలన్నారు. వారి బ్యాగ్‌లను ఎప్పటికప్పుడు చెక్ చేయాలన్నారు. మండల వారిగా మ్యాపింగ్ చేసుకుని అవసరం ఉన్నవాళ్ళని హాస్టల్లో జాయిన్ చేపించాలన్నారు. అంగన్వాడీ పాఠశాలలో బోధనతీరు మెరుగు పడాలన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగల కో-ఆర్డినేటర్లు, అన్ని పాఠశాలల కేజీవిబీ, మాడల్ స్కూల్ హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.

# సోక్‌పిట్‌లను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా నిర్మించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : భూగర్భ జలాలను పరిరక్షించుకునేందుకు సోక్‌పీట్‌ల నిర్మాణాలు అవసరమని, ప్రతీ ఒక్కరూ నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం కలెక్టర్ లింగాలఘనపూర్ మండలంలో పర్యటించి మ్యాజిక్ సోక్‌పిట్ నిర్మాణాలను, ఫర్టిలైజర్ షాపును, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీచేశారు. సోక్‌పిట్ నిర్మాణాన్ని పరిశీలించి ప్రతీఒక్కరూ నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలను పరిరక్షించుకునేందుకు సోక్‌పిట్‌ల నిర్మాణాలు అవసరమన్నారు. చుక్కనీరు కూడా వృధాగా పోనీయరాదని, భూగర్భ జలశాతం పెంపుకు కృషిచేయాలన్నారు. ఫెర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేశారు. ధరలపట్టికను ప్రదర్శింప చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను విక్రయించేటప్పుడు రిజిస్టర్‌లో ఊరు, పేరు, సెల్‌నెంబర్‌లను నమోదు చేయాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం బండ్లగూడెంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చును అడిగి తెలుసుకున్నారు. ఏ సామాగ్రికి ఎంత ఖర్చు చేస్తున్నారని లబ్దిదారుల నుండి తెలుసుకుంటూ ఖర్చు తగ్గించుకుంటూ ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విపత్కర సమయాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలబడాలి

**- జిల్లా పోలీస్ శాఖ తరఫున ఐదు డీడీఆర్ఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాయి.**

**- డీడీఆర్ఎఫ్, అగ్నిమాపక, బెటాలియన్ అధికారులతో సమన్వయ సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, జులై 3 - ప్రభాతవార్త: రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 05 డీడిఆర్ఎఫ్ బృందాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అన్ని శాఖలతో సమన్వయం పాటిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు, 6వ బెటాలియన్ టీజీఎస్పి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా గోదావరి నది వరదలు సంభవించినప్పుడు నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రాంత ప్రజలను సంరక్షించడానికి ఈ బృందాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్, లైఫ్ బాయ్ రింగ్స్, బోట్ పెడల్స్, రోప్స్, ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందాలకు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎలాంటి విపత్తు ఎదురైనా అక్కడి బాధితులను సంరక్షించేందుకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాబోయే భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలు కూడా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విపత్కర సమయాల్లో డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి క్రాంతి కుమార్, 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆపరేషన్స్ ఆర్ఐ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయవ్యాది నిర్మూలనకై కృషిచేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: క్షయవ్యాది నిర్మూలనకై కపడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ భారతదేశం నుండి క్షయవ్యాదిని 2030వరకు నివారించాలనే ఉద్దేశ్యంతో దేశవ్యాప్తంగా ఇంటిన్సెఫైడ్ టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో జిల్లాలో ఉన్న మొత్తం వనరబుల్ పాపులేషన్ 1,66,205మందిని స్క్రీనింగ్ చేసి పది రకాల టీబీ లక్షణాలు అయినటువంటి దగ్గు, జ్వరం, చాతిలో నొప్పి, తెమడలో రక్తం పడడం, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉన్న వారికి తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాది నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 171ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌ల ద్వారా రెండు టీంలుగా విభజించి తెమడ పరీక్షలను తీవ్రతరం చేయడం జరుగుతుందని, లక్షణాలు ఉన్న వారిని 102 వాహనం ద్వారా క్యాంపు నిర్వహించి మహబూబాబాద్‌కు తరలించి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. చికిత్స తీసుకుంటున్న క్షయ వ్యాది గస్తులకు దాతల సహకారంతో ఆరు నెలలకు గాను ఫుడ్, బిస్కెట్స్ అందించడం జరుగుతుందని, జిల్లాలో ఇంకా ఎవరైనా దాతలు ఉంటే క్షయ విభాగాన్ని సంప్రదించి క్షయమిత్రగా పేరు నమోదు చేసుకొని వ్యాదిగ్రస్తులకు సహాయం అందించాలన్నారు. డియంహెచ్‌వో రవిరాథోడ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఎంవో జగదీష్, డాక్టర్ వెంకట్రాములు, డాక్టర్ ప్రమీలరావు, డాక్టర్ సుధీర్, డిఈవో రవీందర్‌రెడ్డి, ఇంచార్జ్ వెల్ఫేర్ అధికారిణి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# దళారి చేతిలో మోసపోయి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**పినపాక ప్రభాతవార్త, జూలై 3:**

తనకు ఉద్యోగం ఇప్పిస్తానని ఓ దళారీ చెప్పిన మాయమాటలు విని మోసపోయిన యువకుడు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు తీసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి యువకుడు పూణెం సప్రీత్ ను కొంతమంది దళారులు మణుగూరు సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి యువకుడి దగ్గర నుంచి 1,50,000 దండుకున్నారన్నారు. ఉద్యోగం రాకపోవడం,ఇచ్చిన డబ్బులు దళారులు ఇవ్వకపోగా ఉద్యోగం కోసం తీసుకొచ్చిన అప్పు కట్టలేక యువకుడు తీవ్ర మనస్థాపానికి గురై గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు భద్రాచలం వర్గించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. చేతికి వచ్చిన కొడుకు ఉద్యోగం పేరిట దళారి చేతిలో మోసపోయి చనిపోవడంతో కుటుంబంలో విషాదం అలుముకుంది. ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న దళారులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

**- దళాలను కఠినంగా శిక్షించాలి**

**- సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వెంకన్న**

ఉద్యోగాల పేరిట మోసాలు చేసే దళారులను అధికారులు కఠినంగా శిక్షించాలని, అదేవిదంగా యువత దళారులు నమ్మి మోసపోయి ప్రాణాల మీదకు తీసుకోవద్దని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు నిమ్మల వెంకన్న కోరారు.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత ఆత్మహత్య

**- వేధింపులే కారణమని తల్లిదండ్రుల ఫిర్యాదు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన ఏసిపి రెహమాన్**

**మధిర జూలై 3 ప్రభాతవార్త :**



ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి ఆర్థిక ఇబ్బందులు భర్త వేధింపులతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మధిర పట్టణంలోనీ సాయి నగర్ లో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన అంజలి(21) గత ఏడాది సెప్టెంబర్ లో సిరిపురం గ్రామానికి చెందిన తడికమల్ల రాము అనే యువకుడ్ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. రాము పట్టణంలోని ఏసి మెకానిక్ షాప్ లో పనిచేస్తుండగా, మృతురాలు అంజలి కూడా స్థానికంగా ఉన్న దుకాణంలో పనిచేస్తుంది. వీరు ఇరువురు కలిసి పట్టణంలోని సాయి నగర్ లో అద్దెకు ఉంటూ జీవన సాగిస్తున్నారు. గురువారం ఉదయం సుమారు పది గంటల సమయంలో మృతురాలు తను నివాసం ఉంటున్న ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది. ఆత్మహత్యకు సంబంధించి కారణాలు తెలియ రాలేదు. అయితే అయితే ఇరువురి మధ్య ఆర్థిక ఇబ్బందులతో పాటు మనస్పర్ధలు నెలకొన్నాయని, తన కూతురిపై కొంతకాలంగా భర్త వేధింపులు కొనసాగుతున్నాయని మృతురాలి తల్లిదండ్రులు పారా కిషోర్ లక్ష్మి కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటన సమాచారాన్ని తెలుసుకున్న పట్టణ సీఐ దోమల రమేష్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, సంఘటన సమాచారాన్ని తెలుసుకొని వైరా ఏసిపి రహమాన్ మధిర కు చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు.

# ఇసుకను వెలికి తీసే యంత్రాలు అద్దెలు ఇచ్చేందుకు ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం పరిధిలో గోదావరి నదికి చెందిన ఇసుక రీచ్ ల నుండి స్థానిక సొసైటీల ద్వారా ఇసుక వెలికి తీసి, ఇసుకను నిలువ చేయు ప్రదేశానికి సరఫరా చేయడానికి మరియు లారీలలో నింపడానికి ఒక్కో రీచ్కు 2 ఎస్కవేటర్లు, 4 టిప్పర్లు, 2 దోజర్లు మరియు 2 వాటర్ స్ప్రింక్లర్లు అద్దె చెల్లింపు పద్ధతిలో కావలెనని, ఇందుకు సంబంధించి ఆసక్తి గల గిరిజన ఏజెన్సీలు ఐటీడీఏ భద్రాచలం వారితో ఎంపానెల్ చేసుకోవడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారములు ఐటిడిఏ కార్యాలయంలోని రూమ్ నంబర్ జి 23, ఐటీడీఏ భద్రాచలం నందు ఈ నెల 4 నుండి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్యలో లభించునని, ఒక్కో ఫారం రుసుము రూ.10వేలకు లభించునని ఆయన అన్నారు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారం మరియు ఈఎండీ రూ.2 లక్షలు ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ భద్రాచలం పేరిట తీసిన డిడి తో పాటు ఈనెల 18వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల ఐటీడీఏ భద్రాచలం నందు సమర్పించవలెనని, దీనిపైన సమయానుసారం మార్పులు చేయడానికి, షరతులు విధించడానికి మరియు ఎలాంటి కారణాలు తెలియజేయకుండా తగిన నిర్ణయం తీసుకోవడానికి ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ భద్రాచలం వారికి పూర్తి అధికారాలు ఉండునని ఆయన తెలిపారు. ఇతర వివరాలు కొరకు ఫోన్ నెంబర్ 9398447909 నందు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# కరెంట్ బిల్లు కట్టలేదని అడిగినందుకు విద్యుత్ శాఖ అధికారులపై దాడి

**సారపాక, ప్రభాతవార్త :**

కొత్తగూడెం సర్కిల్ బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక రిక్షా కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళ కరెంట్ బిల్లు కట్టలేదని అడిగినందుకు విద్యుత్ శాఖ అధికారులు అయినా ఎల్ఎం శ్రీనివాస్ పై విచక్షణ రహితంగా దాడి చేశారని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ కట్ చేసే సమయంలో ఆ మహిళ వాగ్వివాదం దిగారని, అక్కడ ఉన్న పంచాయితీ కార్మికులు విద్యుత్ శాఖ అధికారుల తప్పు ఏమి లేదని పేర్కొన్నా వినలేదని పేర్కొన్నారు. గుడుంబా తయారు చేసే ప్రాంతం కావడంతో వారు ప్రణాళిక ప్రకారం విద్యుత్ శాఖ అధికారులపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎల్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఇట్టి సంఘటన పై విచారించి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ఆళ్లపల్లి జూలై 03 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య అధికారి జయలక్ష్మి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఉన్న రికార్డులను ఫార్మసీలో మందులను ల్యాబ్ స్థితిగతులను వైద్యశాలకు వ్యాధులతో వచ్చినటువంటి వారితో వైద్యశాల పరిస్థితులను స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ వివరాలు వైద్యశాలలో నమోదు చేసి సాధారణ ప్రసవం అయ్యే విధంగా చూడాలి అని అన్నారు. సీజనల్ వ్యాధులు పై సిబ్బందికి అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అనంతరం వైద్యాధికారి సంఘమిత్ర వైద్యాధికారి రేవంత్ ఆధ్వర్యంలో అనంతోగు మర్కోడు ఆశ్రమ పాఠశాలలోను విద్యార్థులు విద్యార్థునులకు సికిల్ సెల్ పరీక్షలు చేయడం జరిగిందని సికిల్ సెల్ అనే వ్యాధి వస్తే రక్తహీనత ఉంటుందని దానిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కాపర్ చోరీకి పాల్పడుతున్న దొంగలు అరెస్టు

**కొత్తగూడెం టౌన్, జూలై 3 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాపర్ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాపర్ల వెంకటేష్ (మాయాబజార్), పాసి రాము (కూలింగ్ ప్లాన్ రామవరం), ఎంపల్లి ఆకాష్ (ఐటిఐ విద్యార్థి రుద్రంపూర్) అను ముగ్గురు కలిసి గత నెల 23, 24 తేదీల్లో సెక్యూరిటీ కార్డు డ్యూటీ మారే సమయంలో మధ్యాహ్నం ఫైవ్ ఇంక్లైన్ మైన్ ఏరియాలో 16 మీటర్ల కాపరు వైరు (విలువ సుమారు పదివేల 900 రూపాయలు ) దొంగిలించారు. సింగరేణి యాజమాన్యం సీసీ కెమెరాల ఆధారంగా వారిని గుర్తించి కొత్తగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి శుక్రవారం మధ్యాహ్నం పరిశోధన గురించి టూటౌన్ ఇన్స్పెక్టర్, సిబ్బంది రైల్వే అండర్ బ్రిడ్జి వైపు వెళ్లి పెట్రోలింగ్ చేయుచుండగా పైన తెలిపిన ముగ్గురు కర్రల సంచిలో కాపర్ వైర్తో రుద్రంపూర్ వైపు వెళుతుండగా పట్టుకుని పంచనామా చేసి పీఎస్కి తీసుకొచ్చారు. విచారించగా వారు నేరం ఒప్పుకున్నారు. దీంతో వారిని రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు పంపించినట్లు సీఐ ప్రతాప్ వెల్లడించారు.

# గిరిజన మహిళ ఆత్మహత్య

**కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:**



గిరిజన మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సం ఘటన కామేపల్లి మండలం గోవిందాల గ్రామంలో గురువా రం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. వాంకుడోత్ ఉష (32) కుటుంబ కలహాల నేప థ్యంలో ఇంట్లో ఫ్యాను కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డింది. ఈ సంఘటన వివరాలు ను పేర్కొంటూ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మృతదేహాని కి పోస్టుమార్టం నిర్వహించి సింగరేణి రూరల్ సిఐ బి.తిరు పతిరెడ్డి సారధ్యంలో హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలలు జైలు శిక్ష

**- లక్ష రూపాయలు జరిమాన విధించిన జడ్జి**

**మధిర జూలై 3 ప్రభాతవార్త :**

చెక్ బౌన్స్ కేసులో మధిర జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల 6 నెలలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెల్లడించారు. మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన గద్దల దిలీప్ కుమార్ అనే వ్యక్తి నుండి ఇతనికి దూరపు బంధువైన రాయపట్నం గ్రామానికి చెందిన కటారపు యశోద అనే మహిళ రూ 1.5 లక్షలు తన వ్యక్తిగత అవసరాల కోసం 2015 ఫిబ్రవరిలో రుణం గా తీసుకుంది. ఈక్రమంలో దిలీప్ కుమార్ కు చెక్కును ప్రాంసరి నోటును ఇచ్చింది. అవసరానికి రుణంగా తీసుకొని బదులుగా ఇచ్చిన చెక్కు బ్యాంకర్ వద్ద నిరాదరణకు గురైన విషయమై బాధితుడు కోర్టును ఆశ్రయించగా విచారణ నిర్వహించిన జడ్జి బాధితుడి పక్షాన తీర్పును వెల్లడిస్తూ చెక్కు ఇచ్చిన మహిళకు 6 నెలలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధిస్తూ గురువారం తీర్పును వెల్లడించారు.

# వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-వరదలపై అధికారుల సమీక్షా సమావేశం**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
వర్షాకాలంలో వరదల పట్ల మండల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ అన్నారు. దుమ్ముగూడెం మండల వివిధ శాఖల అధికారులతో మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం వరదలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మాట్లాడుతూ ... వరదలపై గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని గత వరదలను దృష్టిలోపెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలను చేపట్టి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆయన తెలిపారు. వరదలు వస్తే ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పునరావాస కేంద్రాల్లో తలదాచుకునే ప్రజలకు వైద్య సదుపాయాలు అందించాలని ఆయన అదికారులను కోరారు. వరదల్లో ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులందరూ మండల కేంద్రంలోనే ఉంటూ వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఎస్సై గణేష్, పీహెచ్‌సీల వైద్యాధికారులు, మిషన్ భగీరథ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నల్లపు దుర్గాప్రసాద్‌కు పీసీసీ ప్రధాన కార్యదర్శి హోదా వరించడం పట్ల హర్షం

**-ఘనంగా సన్మానించిన పొదెం వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ము గూడెం మండలంలోని గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన భద్రాచలం నియోజకవర్గం నాయకులు నల్లపు దుర్గాప్రసాద్‌ని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అనంతరం పొదెం వీరయ్య మాట్లాడుతూ ... నల్లపు దుర్గాప్రసాద్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల హర్షణీయమన్నారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండల కార్యకర్తలు, నాయకులు మాట్లాడుతూ... దుర్గా ప్రసాద్ ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని కాంగ్రెస్ కోసం పని చేస్తున్నారని, రాష్ట్ర కార్యదర్శి పదవి ఇవ్వడం శుభపరిణామమని అన్నారు. దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, మండల ఉపాధ్యక్షులు నటరాజ స్వామి, తెల్లం హరి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పూజారి సూర్యచంద్రరావు, సీనియర్ నాయకులు అప్పలరెడ్డి, మద్ది కుమారి, సందీప్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు సిద్దిప్రవీణ్, గంట్ల ప్రశాంతి, బుర్రి లావణ్య, వాసం రామ్ కుమార్, మున్నా, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-మిషన్ భగీరథ ఏఈకు సమ్మె నోటీస్ అందజేసిన సీఐటీయూ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలనే డిమాండ్‌తో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పనులు బందు పెట్టి సమ్మెలో పాల్గొంటున్నామని మిషన్ భగీ రథ ఏఈకు సీఐటీయూ అనుబంధ తెలంగాణ మిషన్ భగీరథ కార్మికుల యూనియన్ నాయకులు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ .. కేంద్రలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఉన్న చట్టబద్ధ సౌకర్యాలు రద్దు చేస్తూ నాలుగు కోడ్‌లుగా మార్చిందని, ఫలితంగా కార్మికులకు కనీస సౌకర్యాలు లేకుండా పోతున్నాయని, కార్మికులకు జీతాలు పెంచే హక్కును యజమాని దయాదాక్షరాలు వదిలేసే విధంగా చట్టాల మార్పు చేసిందని, ఈ కోడ్‌లు ఫలితంగా కార్మికులు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే ఈ కోడులను రద్దు చేయాలని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని, మిషన్ భగీరథ కార్మికులకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం ప్రతినెలా ప్రభుత్వ నుండి నుండే జీతాలు చెల్లించాలని, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, పండగ సెలవులు, వారంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు సాయి చందు, శ్రీను, దాసు, సంతోష్, సమ్మయ్య, కళ్యాణ్, సోమరాజు, రాములమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# గోమాంసం విక్రయాలు అరికట్టాలి

**-రాష్ట్ర పశుసంవర్ధన శాఖ మంత్రి శ్రీహరికి లక్ష్మీనగరం కళాకారుడు వినతి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో గోమాంసం విక్రయాలను అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వం గోసంరక్షణ కమిటీలు వేయనున్న తరుణంలో భద్రాచలం నియోజకవర్గానికి గోసంరక్షణ కమిటీ వేసి విక్రయాలను అరికట్టాలని కోరుతూ రాష్ట్ర పశుసంవర్ధన, క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరికి దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన టీటీడీ హెచ్‌డీపీపీ ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతి బుధవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రుల ముఖాముఖి నిర్వహణలో భాగంగా సమస్యలతో కూడిన పత్రాన్ని పిలకా నాగేందర్‌రెడ్డి మంత్రికి సమర్పించారు. పెద్దబండిరేవు గ్రామంలో దలసింగరాజు, పోతురాజు, నాగులమ్మ దేవాలయానికి చెందిన గిరిజన గుడి పూజారి పూనెం రమేష్‌కు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న దూపదీప నైవేధ్య పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలని, అలాగే పెద్దబండిరేవు గ్రామంలో మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు మార్చి వేరొక పేరు చేర్చారంటూ లబ్ధిదారుడు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. జూలై 22న తెలంగాణ సాహితి యోధుడు, పద్య రచన కావ్య పితామహుడు దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆయన పేరిట సంగీత, సాహిత్య కళారంగాల్లో విశేష కృషి చేసిన ఉద్దండులకు అవార్డులు మంజూరు చేయాలని పిలకా నాగేందర్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు.






# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాస రావు**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
ఎండతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపద్యంలో మండల ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాస రావు గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృది ఎక్కువగా ఉంటుందన్నారు. తప్పనిసరిగా ప్రజలందరూ నీటిని వేడి చేసుకుని చల్లారిన తరువాత తాగాలన్నారు. సీజన్‌లోప్రజలు వర్షం నీటిలో తడవకుండా జాగ్రత్త వహించాలని, ఏమైనా అనారోగ్య లక్షణాలు కనబడితే వైద్యులను ఆశ్రయించి వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# స్త్రీలకు గర్భ కోశ వ్యాధుల ఉచిత పరీక్షా శిబిరం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలంలోని చిన్న జీయర్ మఠంలో గురువారం స్త్రీలకు గర్భకోశ వ్యాధుల ఉచిత పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. వికాస తరంగణి, లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఈ క్యాంపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ... చిన్న జీయర్ మఠం ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా 1481 క్యాంపులు నిర్వహించి, 1482వ క్యాంపు భద్రాచలంలో నిర్వహించామని, పరీక్షల కోసం మహిళలు అధిక సంఖ్యలో వచ్చారని తెలిపారు. 35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఈ పరీక్ష చేయించుకోవడం ద్వారా రాబోయే గర్భకోశ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు, వికాస తరంగణి అధ్యక్షురాలు కమల కుమారి, చినజీయర్ మఠం అధ్యక్షులు వెంకటాచారీ, వికాస తరంగిణి జిల్లా అధ్యక్షురాలు రోజా రమణి, గర్భకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ మాధవి, డాక్టర్ జయభారతి, వికాస తరంగిణి చక్రవర్తి , లయన్స్ సెక్రెటరీ సిద్ధారెడ్డి, హరిచంద్ర నాయక్, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రామయ్య సేవలో రాహుల్‌సింగ్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం కేంద్ర ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ సింగ్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సార్వత్రిక సమ్మెను జయపద్రం చేయండి

**- గేట్ మీటింగ్‌లో కార్మిక సంఘాల జేపీసీ నాయకులు**

రుద్రంపూర్, జూలై 3 – ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్, సివిల్ ఆఫీస్ నందు జరిగిన ద్వారా సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ, ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికేఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని అన్నారు. కొత్తగూడెం ఏరియా, ఏరియా వర్క్ షాప్ ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష అధ్యక్షతన జరిగిన జేపీసీ మీటింగ్ లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటియుసి, సెంట్రల్ కమిటీ మెంబర్ జి.వీరస్వామి, సిఐటియు, బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, మాట్లాడుతూ... 44 కోడ్స్ లను 4 కోడ్స్ గా కుదించి, విభజించి, కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని, ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని, మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని,



మన సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర, ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 నా జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎండి గౌస్, బ్రాంచ్ కార్యదర్శి అశోక్, సెంట్రల్ నాయకులు, పోశం శ్రీనివాస్, ఎం కొమురయ్య,సంఘవీర ఐమంత్స్, వెంకటస్వామి, ఫిట్ కార్యదర్శిలు కె.నటరాజ్ ఈ మోహన్ రెడ్డి, రవికుమార్, సాంబమూర్తి, ఫిట్ కార్యదర్శిలు మధు కృష్ణ, ఎస్కె హుమాయిన్, సంధబోయిన శ్రీనివాస్, రాజ్ కుమార్ గుమ్మడి మురళి, గుమ్మడివీరయ్య, బాబుదిన్, చందులాల్, వెంకట దుర్గ, పి. కృష్ణ, గోపాల్, మహేశ్వరరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరం బ్యానర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ

కొత్తగూడెం, జూలై 3 – ప్రభాతవార్త:

వికాస తరంగిణి కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమం పోస్టర్‌ను గురువారం ఎస్పీ రోహిత్‌రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... శుక్రవారం రేగళ్ల గ్రామంలో ఉచిత క్యాన్సర్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు హాజరవుతున్నారు. కావున ఈ క్యాన్సర్ క్యాంప్ ని మహిళలందరూ ఉపయోగించుకోవాల్సిందిగా వికాస తరంగిణి కోఆర్డినేటర్ గుంటూరి రమాదేవి, సభ్యులు రాజ్యలక్ష్మి, పూర్ణ మొబైల్స్ యజమాని యెల్లంది




పూర్ణచందర్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అవకాశాన్ని అందుపుచ్చుకొని.. అంచలంచెలుగా ఎదగాలి...

**- ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్**

**- ప్రాంతం ఏదైనా పదవి ఏదైనా నిబద్ధతతో పనిచేయడం ఇతడి మార్క్..**

**- వచ్చి రాగానే ఔట్సోర్సింగ్ కార్మికుల పిఎఫ్ సెటిల్మెంట్...**

**- ఏడాది కాలంలోనే 650 మందికి ఉద్యోగ అవకాశాలు**

**- రిజిస్ట్రేషన్ చేయించుకుంటే నే మొదటి ప్రాధాన్యత...**

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 3 – ప్రభాతవార్త:



ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో యువతకు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే కష్టతరం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగం కోసం కాలయాపన చేయకుండా జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువత ప్రైవేట్ రంగ సంస్థలు అందిస్తున్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని అంచలంచెలుగా ఎదగాలని భద్రాద్రి జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ పిలుపునిచ్చారు. గురువారం చుంచుపల్లి మండల కార్యాలయంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళా ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ,కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, 30 మందిని షార్ట్ లిస్ట్ చేసి ఫైనల్ ఇంటర్వ్యూకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రతి నెల వివిధ కంపెనీల తో సమన్వయం చేసుకుంటూ రెండు లేక మూడు జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు మార్గదర్శిలా నిలుస్తున్న జిల్లా ఉపాధి కల్పనాధికారి పై ప్రత్యేక కథనం...

**- ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ప్రాధాన్యత... వన్ టైం రిజిస్ట్రేషన్.. లైఫ్ టైం వ్యాలిడిటీ..**

ఒకప్పుడు ఉద్యోగాలు అంటే ఎక్కువ శాతం ప్రభుత్వ రంగ సంస్థల్లోనే ఉండేవి అందులో నియామకాలు చేపట్టడం కోసం ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన ఉపాధి కల్పన కార్యాలయాలు (ఎంప్లాయిమెంట్ ఆఫీస్) ద్వారా సీనియారిటీ, అర్హత ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న యువతకు ప్రాధాన్యత కల్పించడంతో అవకాశాలు లభిస్తుండేవి. చదువు పూర్తి చేసుకున్న యువత సైతం ఎంప్లాయిమెంట్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఆసక్తి చూపేవారు. దేశంలో జరిగిన ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రైవేట్ రంగ సంస్థల వ్యాపారాలు ఊపొందుకున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల్లో కన్నా ప్రైవేట్ రంగ సంస్థల్లోనే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉండడం దీనికి



తోడు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా అర్హత అనుభవాన్ని ఆధారంగా చేసుకుని నియామకాలు జరుగుతున్నాయి. దీంతో యువత ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ పై ఆసక్తి కనబరచడం తగ్గించారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా నియామకాలు చేపడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ సూచించారు. గతంలో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కు కాలపరిమితి ఉండేదని కాల పరిమితం ముగిసిన వెంటనే మరల రెన్యువల్ చేసుకునే విధానం ఉండేది కానీ 2022 సెప్టెంబర్ నుండి ప్రభుత్వం లైఫ్ టైం వ్యాలిడిటీతో వన్ టైం రిజిస్ట్రేషన్ విధానాన్ని తీసుకొచ్చిందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**- నిబద్ధత నిజాయితీతో పనిచేయడం ఇతని మార్క్..**

సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగం తో ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో ప్రజా శ్రేయస్సు కోసం నిజాయితీగా పని చేసేవారు తోటి ఉద్యోగులకు ఆదర్శంగా ఉండటమే కాకుండా ప్రజల మన్నలను సైతం పొందుతారు ఆ కోవకు చెందిన అధికారి మన జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్. జులై 19 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పనాధికారిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లాలో పనిచేస్తున్న 104 మరియు ఆరోగ్యశ్రీ ఉద్యోగుల పీఎఫ్ సమస్యను పరిష్కరించారు. ఏడాది గడవకముందే జిల్లా వ్యాప్తంగా దాదాపు 500 మందికి పైగా నిరుద్యోగ యువతకు ఫార్మా, బ్యాంకింగ్ ,రియల్ ఎస్టేట్ ,ఆటోమొబైల్, వంటి ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ప్రతినెల రెండు లేదా మూడు జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం ద్వారా చదువు పూర్తి చేసుకుని ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న యువతకు అవకాశాలను కల్పిస్తున్నారు. అంతేకాకుండా ఈ ఏడాదిలోనే ఖమ్మం, కొత్తగూడెం ఆర్టీసీ బస్ డిపోలో 160 మందిని ఎంప్లాయిమెంట్ కార్యాలయం ద్వారా డ్రైవర్లుగా ఉద్యోగాలు పొందేందుకు కృషి చేశారు. ఐడిఓసి కార్యాలయం నందు నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సంబంధించిన నోటిఫికేషన్ వివరాలను ఎప్పటికప్పుడు నిరుద్యోగ యువతకు తెలిసేలా చర్యలు తీసుకున్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

**- కార్పొరేషన్ మేనేజర్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన నాయకులు**

కొత్తగూడెం టౌన్, జూలై 3 – ప్రభాతవార్త:



కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ప్రధాని మోడీ కార్పొరేట్ కంపెనీల వత్తాసు పలుకుతున్నారని ఏ ఐ టీ యూ సీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమాలయ్య విమర్శించారు. 44 కార్మిక చట్టాలలో , 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, కార్మికుల హక్కులను కేంద్రం హరిస్తోందని దీనిని నిరసిస్తూ ఈ నెల 9న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ముందస్తుగా మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ రవిప్రసాద్ కు సమ్మె నోటీసు ను అందజేశారు. ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ధ్రప్రభుత్వం ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో 47 కోట్ల మందికి నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 9న జరుగు ఒక్కరోజు సమ్మె శాంతియుతంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, కర్షకులు పాల్గొంటారని తెలిపారు. మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు , కార్మికులు కూడా పాల్గొనేందుకు అధికారులు సహకరించాలని సూచించారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ఏ ఐ టీ యూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెద్దాడి నగేష్, మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు మేకల సంపత్, ఇమ్రాన్, శ్రీనాథ్, సంతోష్, గాయత్రి, స్వప్న, మంజుల, ధరణి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకి ప్రత్యేక కౌన్సెలింగ్..

కొత్తగూడెం, జూలై 3 – ప్రభాతవార్త:

సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకి ప్రత్యేక కౌన్సెలింగ్‌ను ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి తర్వాత సాంకేతిక విద్యకు బెస్ట్ ఛాయిస్ అని, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల పదో తరగతి తర్వాత సాంకేతిక విద్యకు పాలిటెక్నిక్ డిప్లమా ఒక బెస్ట్ ఛాయిస్ అన్నారు. 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి చేసిన తర్వాత టెక్నికల్ సూపర్వైజర్ క్యాడర్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటు రంగంలో ఉద్యోగం పొందే అవకాశాలు ఉందన్నారు. స్వయంగా ఒక ఇండస్ట్రీ స్థాపించుకోవడానికి ఇతరులకు ఉద్యోగం ఇచ్చే స్థాయికి వెళ్ళవచ్చని, లాటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్ లో ఉత్తమ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చని చెప్పారు. సీసీసీ నస్పూర్ మంచిర్యాలలోని సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెకానికల్, మైనింగ్ బ్రాంచ్ లో 300 సీట్లు కలవు. 150 సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకి ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశం ఇవ్వబడుతుంది. సింగరేణి ప్రస్తుత మరియు మాజీ ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక కౌన్సిలింగ్ 5వ తేదీ ఉదయం 8 గంటలకు సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కాలేజ్ సి.సి.సి, నస్పూర్ నందు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఉపయోగించుకోవాలని కోరారు.

## క్రీడా పాఠశాల విద్యార్థులకు ట్రాక్ షూస్, స్పోర్ట్స్ డ్రెస్ అందజేత

**- పాల్గొన్న ఐటీడీఏ పీవో రాహుల్**

**పాల్వంచ టౌన్, జూలై 3 – ప్రభాతవార్త:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో క్రీడా విద్యార్థులకు ఆటలు ఆడడానికి ట్రాక్ షూస్, స్పోర్ట్స్ డ్రెస్ మరియు స్పోర్ట్స్ మెటీరియల్‌లను ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మలు అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని క్రమశిక్షణతో క్రీడా తో పాటు విద్యను కూడా నేర్చుకోవాలని తెలిపారు. ఈ అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో ఆటలాడి పతకాలు సాధించాలని అదేవిధంగా ఈ సంవత్సరం జరగబోయే ఐఎస్ఎల్ లో చాంపియన్షిప్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, ఎ ఎస్ ఓ వెంకట నారాయణ, ఇన్చార్జి హెచ్ ఎం శంకర్,వార్డెన్ పోలిబోయిన వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, వీటి దొడ్డ అంజయ్య, కోచ్ వాసు,ప్రసాద్, సంజిత్ మండల్ పాఠశాల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్

**- విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం అవ్వండి**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

**పాల్వంచ టౌన్, జూలై 3 – ప్రభాతవార్త:**




విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ జిల్లా మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ... బ్రిటిష్ పరాయి పాలకుల చెర నుండి భరతమాత విముక్తి కోసం విద్యార్థులను అందరిని ఒక్క తాటిపైకి తీసుకురావటానికి లక్నో నగరాన బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు సమరశీల ఉద్యమాలు కొనసాగిస్తున్న ఈ దేశ ప్రథమ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్య ఉపాధి హక్కుల సాధనకై సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని కేవలం డబ్బున్న వాడే విద్యను అభ్యసించే రోజులు రాబోతున్నాయని ఇటువంటి విద్యా వ్యతిరేక నూతన విద్యా విధానాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వర్క అజిత్, గే హరీష్, షాహిద్, రణధీర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో మాజీ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా, జిల్లా కార్యదర్శి వహీమ్ దాదా, అధ్యక్షుడు జర్పుల ఉపేందర్, గుండాల సుజన, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బతుల సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న జరిగే సమ్మెను విజయవంతం చేయండి

**- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జేఏసీ నాయకుల పిలుపు**

**కొత్తగూడెం టౌన్, జూలై 3 – ప్రభాతవార్త:**



ఈనెల 9వ తేదీన జరగనున్న దేశవ్యాపిత ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పోరేట్ హెడ్ ఆఫీస్ ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్‌లను జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,ఏఐటియుసీ నుండి యర్రగాని కృష్ణయ్య, ఐ ఎన్ టి యు సి నుండి పితాంబరం,ఆల్బర్ట్ సిఐటియు టి యు సి ఐ నుండి పి సతీష్ లు పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అత్యంత దుర్మార్గంగా రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించేస్తుందని విమర్శించారు.పోరాడే హక్కును, సమ్మె చేసే హక్కును,వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను లేకుండా చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు పెట్టుబడుదారులకు దోచిపెట్టడానికి,సింగరేణి బొగ్గు బావులను బడా పెట్టుబడుదారులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. పనిగంటలను పెంచి శ్రమదోపిడికి పాల్పడే ప్రయత్నాలు ను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి, ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవడానికి ఈ నెల 9వ తేదీన జరగనున్న సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## రేపు జూలూరుపాడులో జరిగే ఏఐవైఎఫ్ జిల్లా 2వ మహాసభను జయప్రదం చేయండి

**కొత్తగూడెం టౌన్, జూలై 3 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ జూలూరుపాడు లో ఈ నెల జూలై 5 న జరిగే మహాసభను జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించి జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏఐవైఎఫ్ 1959 మే 3 న ఆవిర్భవించిందని దేశం కోసం ప్రాణాలర్పన చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలను ముందుకు కొనసాగుతుందన్నారు. జిల్లాలో పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 5000 రూపాయలు తక్షణమే ఇవ్వాలని, డ్రగ్స్ మత్తు పదార్థాలు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖయ్యూమ్, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు గోపి, దిలీప్, భూనోత్ శ్రీను, రసూల్, జావిద్, రవి,ఉదయ్, వెంకట్, రోహిత్, శ్రీకాంత్, హరీష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## నేడు హైదరాబాద్‌లో జరిగే ఖర్గే సభకు కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరండి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల...**

**పాల్వంచ టౌన్, జూలై 3 – ప్రభాతవార్త:**



ఈ నెల 4 తేదీన అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్న సందర్భంగా జరిగే కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు తరలిరావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్‌లోని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమారు 15 వేల మందితో హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నారన్నారు. రాబోయే స్థానిక సంఘ ఎన్నికల్లో కార్యకర్తలు చేపట్టే ప్రచార కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేయనున్నారని కొత్వాల అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఖర్గే తో పాటు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర మంత్రులు పిసిసి కమిటీ సభ్యులు పాల్గొననున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ ఎస్పీఆర్కె ఆచార్యులు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, బద్దికిషోర్, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, షేక్ చాంద్ పాషా, పులి సత్యనారాయణ, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి మాలోత్ కోటి నాయక్, వాసుమల్ల సుందర్రావు, అలెక్స్, ఓసెట్టి సాంబయ్య, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, బోధ శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, భవాని, బండి నాగరాజు, కొత్తపల్లి రవి, లింగయ్య నాయక్, దాసరి యాకయ్య, దేవీలాల్ ,కామాచారి, తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల పరిశీలన

**ములకలపల్లి, జూలై 3 ప్రభాతవార్త:**

విద్యార్థులకు సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతుండగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ఆ పరీక్షలను పరిశీలించారు. మండల పరిధిలోని కమలాపురంలో ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు సికిల్ సెల్ (రక్త హీనత) వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. అయితే అయితే మండల పర్యటనకు వచ్చిన ఆయన ముందుగా పాఠశాలను సందర్శించి వ్యాధి నిర్ధారణ పరీక్షలను పరిశీలించి వైద్యులను అడిగి తెలుసుకుని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సాయి కళ్యాణ్, సికిల్ సెల్ ప్రోగ్రాం ఆఫీసర్ మధు చరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# నానో, ద్రవ, యూరియా వాడకాన్ని రైతులు ప్రోత్సహించాలి

**- మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్**

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బోనకల్, చిరునోముల, రావినూతల, బ్రాహ్మణపల్లి, రామాపురం, కలకోట గ్రామాలలో నానో యూరియా వాడకంపై మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నానో యూరియా యొక్క కణాలు చాలా చిన్న పరిమాణం కలిగి ఉండటం వలన, పంటకు దాని లభ్యత 80 కన్నా ఎక్కువ ఉంటుంది. ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్ధవంతంగా తీరుస్తూ, ఆకులలో కిరణజన్య సంయోగక్రియను పెంచుతుంది, వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుంది, ఉపయోగకరమైన పిలకలను మరియు



శాఖలను పెంచుతుంది. ఇది పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుంది. పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. రైతులు 500 మి. లీ నానో యూరియా బాటిల్ ను సులభంగా ఉపయోగించవచ్చు మరియు నిల్వ చేయవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, షేక్ హుస్సేన్ సాహెబ్, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలం ఆక్రమించిన ప్రతి ఒక్కరికి నోటీసులు ఇవ్వాలి

**- అధికార పార్టీ నేతలకు చుట్టంగా అధికారుల పనితీరు**

**- ఎంపీడీవో, ఆర్ అండ్ బి కార్యాలయాల ఎదుట సిపిఎం ధర్నా**

**మధిర జూలై 3 ప్రభాతవార్త :**

రాజకీయాలకతీతంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన ప్రతి ఒక్కరికి నోటీసులు ఇవ్వాలని, ఆక్రమణ స్థలాలను స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట, ఆర్ అండ్ బి కార్యాలయం ఎదుట తుర్లపాడు గ్రామానికి చెందిన ప్రజలు పార్టీ నాయకులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపవరం పంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో సిపిఎం పార్టీ కి చెందిన మద్దాల ఏబు కుటుంబానికి ఆర్ అండ్ బి అధికారుల ఆదేశాలతో గ్రామ కార్యదర్శి రహదారి పక్కనే ఇంటి నిర్మాణం ను తొలగించాలని నోటీసులు జారీ చేయడం ను తీవ్రంగా ఖండించారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఇదే గ్రామంలోనే రోడ్డు ప్రక్కనే నిర్మాణాలు చేసుకున్న వారికి నోటీసులు జారీ చేయకుండా కేవలం ఏబు కుటుంబానికి ఇవ్వడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు



చేపట్టిన అందరికీ నోటీసులు జారీ చేయాలని, గ్రామంలో దళితుల ఇళ్ల స్థలాలు కు సంబంధించి సర్వేనెంబర్ 17 లో అన్యాక్రాంతమైన భూమిని స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఏకపక్ష విధానాలతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొంతమంది నాయకులు చేస్తున్న దుశ్చర్యల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ స్థలం పంచాయతీ స్థలం ఆక్రమాలు గురైతే స్వాధీనం చేసుకునేందుకు తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి నాయకులు నాయుడు శ్రీరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్వా ఆశ్రమంతో సింగరేణి అవగాహన ఒప్పందం

**- పచ్చదనంతో పాటు స్థానికుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు**

**- ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కల పెంపకం**

**- పర్యావరణ పార్కుల ఏర్పాటు, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు**

**- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు**

**కొత్తగూడెం, జూలై 3 – ప్రభాతవార్త:**

సింగరేణి గని ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ మరియు అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా మరియు పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం హైదరాబాద్ కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ నుండి సీఎండీ ఎన్. బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్‌తో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున మొక్కలను నాటడం, పెంచడంతో పాటు ఎకో పార్కులను నిర్మించడం, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మీద, ఖాళీ ప్రదేశాలలో, బొగ్గు రవాణా బెల్టులకు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు. ప్రతి ప్రదేశంలో నాటిన మొక్కలు 90 పైబడి పాదుకొని




వృక్షాలుగా పెరగడానికి కృషి చేస్తారు. ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ, వారి అవసరాలకు, ఉపాధి కల్పనకు కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది. సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలను నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతోంది కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది అన్నారు. కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని, ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత మరియు సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ కార్యదర్శి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర సింగ్ బ్రార్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పొట్రు, ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పదోన్నతలు, బదిలీలు చేపట్టాలి...

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గాభవాని డిమాండ్**

**చింతకాని ప్రభాతవార్త జులై 3 :**




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను, బదిలీలు అమలు చేయాలని పిఆర్సీ నివేదికను తెప్పించుకొని 01జులై 2023 నుండి అమలు చేయాలని, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గ భవాని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. గురువారం మండల కమిటీ అధ్యక్షతన యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది మండలంలో ఉన్న పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని హామీలు నీటి మూటలుగానే మిగిలాయని విమర్శించారు కేజీబీవీ, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కేజీబీవీ ఉపాధ్యాయినిల సమ్మెకాలపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల పని వేళలు శాస్త్రీయంగా నిర్ణయించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని కోరారు. బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని, విని82020 ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రవేశపెట్టి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కృషిచేయాలని, బాధ్యతగా పనిచేసి విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, కుటుంబ సర్వే పైకం చెల్లించాలని డిమాండ్ చేశారు. క్యాంపైన్ నందు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెడిఎస్పీ. రమణ,తోటకూరి. శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, భాగ్య, ప్రీతమ్, జమలయ్య, అనిల్ , సురేష్,రాజయ్య, పుల్లారావు, శశికుమార్ కృష్ణారావు, పాపా, మహేశ్వర్ , వాసు, ఖాదర్,శ్రీనివాసరావు, శంకర్ రెడ్డి, బిక్షం, వెంకటేశ్వర్లు, కిషన్, పూర్ణచంద్రరావు ,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరడ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా శంకర్

**చింతకాని ప్రభాతవార్త జులై 3:**



నేరడ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా కోట శంకర్ మాదిగను గురువారం ఏకగ్రీవంగా ఎన్ని కోట్లు జరిగింది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ప్రతి గ్రామంలో నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే దీనిలో భాగంగానే గురువారం నేరడ గ్రామానికి అధ్యక్షుడిగా యువకుడు విద్యావంతుడు కోట శంకరును ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రవీంద్ర తెలిపారు ఉపాధ్యక్షుడిగా గుండెపోగు నరేష్ ప్రధాన కార్యదర్శిగా పెరిక ప్రవీణ్ కుమార్ ప్రచార కార్యదర్శిగా వీరితోపాటు 15 మందితో కూడిన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు

# పచ్చిరొట్ట.. దిగుబడిలో దిట్ట..

- భూసారం పెంపునకు ఉపయోగం.
- ఎకరానికి 10 నుంచి 12 కిలోల విత్తనాలు
- 25 నుంచి 30 రోజుల్లో కోత దశకు
- సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు



కరకగూడెం, ప్రభాత వార్త: పచ్చిరొట్ట పంట దిగుబడిలో ప్రధాన భూమిక పోషిస్తుంది. భూసారం పెంపులో దిట్ట. భూముల్లో రేగడి మట్టి పోసేకంటే.. నేల స్వభావానికి అనుగుణంగా పచ్చిరొట్ట ఎరువు సాయంతో సారవంతంగా మార్చుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఇందులో జీలుగ సాగు చక్కటి ఫలితాలు ఇస్తున్నది. నేల స్వభావాన్ని బట్టి జీలుగ సాగు చేసుకుంటే ఆపై వేసే పంటలకు అనుకూలంగా ఉంటుంది. పచ్చిరొట్ట ఎరువు కోసం నిర్దేశించిన మొక్కలను పొలంలో కలియదున్నడం వల్ల అవి కుళ్లి మొక్కలకు సారవంతమైన భూమిని అందిస్తుంది. జీలుగ పూతదశకు రాగానే నేలలో కలియదున్నితే అత్యధిక పరిమాణాల్లో నేలకు పోషకాలు అందుతాయి. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తాకు అసలు ధర రూ. 1,898 ఉండగా, 65 శాతం సబ్సిడీ పోగా, రూ. 665 చెల్లించి పొందొచ్చు. పచ్చిరొట్టె వల్ల భూమి సారవంతంగా మారుతుంది. పశువుల పేడకంటే పచ్చిరొట్ట పది రెట్లు భూమిని ఎక్కువ సారవంతం చేస్తుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. నత్రజని, భాస్వరం వాడకం కూడా తగ్గుతుందని, అంతేగాక నాణ్యమైన పంట దిగుబడి వస్తుందని చెబుతున్నారు. పచ్చిరొట్ట అనుకున్న ఫలితాలు ఇస్తుండడంతో గ్రామాల్లో రైతులు ఈ పంట సాగుపై ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

**- నెల రోజుల పంట.**

ఏకవర్షిక మొక్కల్లో ప్రథమ స్థానం జీలుగదే. మొక్కలు నాటిన 25 నుంచి 30 రోజుల్లోనే పంట ఏపుగా పెరుగుతుంది. ఎకరానికి 10 నుంచి 12 కిలోల విత్తనాలు అవసరం ఉంటుంది. దుక్కిలో 20 నుంచి 30 కిలోల యూరియా వేసి ఆపై విత్తనాలు చల్లుకోవాలి. బిందుసేద్యం ద్వారా అయితే సాళ్లల్లో విత్తుకోవాల్సి ఉంటుంది. మొక్కలు బాగా పెరిగేందుకు క్రమపద్ధతిలో నీటి తడులు ఇవ్వాలి. 25 నుంచి 30 రోజులకు మొక్కలు ఏపుగా పెరిగి పూతదశకు చేరుకుంటుంది. ఆ సమయంలో మొక్కలను మొదళ్ల వద్ద కత్తిరించాలి, లేదా రోటోవేటర్ సహాయంతో కలియదున్నాలి. దున్నిన అనంతరం 100 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్‌ను దుక్కిలో వేయాలి. సూపర్ పాస్ఫేట్ వల్ల మొక్కల అవశేషాలు బాగా కుళ్లి పచ్చిరొట్ట ఎరువు తయారవుతుంది. కుళ్లే దశలో నీటిని సక్రమంగా అందించాల్సి ఉంటుంది. పచ్చిరొట్ట ఎరువులకు ముఖ్యంగా జీలుగ, జనుము, సీమ జీలుగ, పిల్లి పెసర, నీలి, అడవి నీలి(వెంపలి) వాటిని రైతులు ఎక్కువగా ఉపయోగిస్తారు. చాలా ప్రాంతాల్లో రైతులు జీలుగ సాగుకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు.

**- పచ్చి రొట్ట గుణగణాలు.**

క్షార గుణం గల భూములు అంటే.. చౌడు భూములు, వరి పండించే భూముల్లో పచ్చిరొట్ట వేస్తారు. పూతదశలో కలియదున్నడం వల్ల ఎకరానికి 9 నుంచి 10 టన్నుల పచ్చిరొట్ట లభిస్తుంది.

**- పచ్చిరొట్ట సాగులో మెళకువలు.**

ప్రధాన పంట కోయగానే నేలలో మిగిలిన తేమను సద్వినియోగపరచుకొని పచ్చిరొట్ట ఎరువులు విత్తుకోవాలి. తేమ చాలని ప్రాంతాల్లో వేసవిలో దుక్కి దున్ని తొలకరి వర్షాలు పడగానే విత్తుకోవాలి. నీటి వసతి కలిగిన ప్రాంతాల్లో వేసవిలో సాగు చేయడం లాభదాయకం. రెండు పంటల మధ్య కాల వ్యవధిలో విత్తుకొని కలియ దున్నవచ్చు. పసుపు, కంది పంటల వరుసల మధ్య పచ్చిరొట్ట పెంచి పూత సమయంలో కలియ దున్నాలి.

**- లాభాలు అనేకం.**

పొలంలో జీలుగను కలియదున్నిన తర్వాత అవి నేలకు, ఆపై వేసే పంటకు విశేషమైన లాభాలు అందిస్తుంది. ప్రధాన పంటకు ముందస్తుగా నేలను తయారు చేస్తుంది. మొక్కలకు 2 శాతం నత్రజని, సూపర్‌పాస్ఫేట్‌ను అదనంగా అందుతుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మధాతువులను పంటకు చేకూర్చుతాయి. నేలలో కరుగని మూలకాలను పంటకు అనుకూలంగా మార్చుతాయి. నీటి నిల్వ సామర్థ్యం పెంచుతుంది. నేల సహజ మిత్రులైన వానపాముల ఉత్పత్తికి దోహదం చేస్తాయి. లెగ్యూంజాతికి చెందిన మొక్క కావడంతో వేర్లల్లో నత్రజని స్థిరీకరణ అధికంగా ఉంటుంది. తుంగ, గరిక వంటి కలుపు మొక్కలను అడ్డుకుంటుంది. నేల భౌతిక స్థితి (నేల ఆకృతి) మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుంది. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి. జీవ రసాయన చర్యల వల్ల నేల సారం పెరుగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకొని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. నేలలో క్లిష్ట (లభ్యం కాని) రూపంలో ఉన్న అనేక పోషకాలను లభ్య రూపంలోకి మారుస్తాయి. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడుతాయి. కలుపు మొక్కలు పెరుగకుండా నివారించవచ్చు. జీలుగ, సీమ జీలుగ వంటి హరిత పైరులు వేసినప్పుడు వాటి వేళ్ల ఎక్కువ లోతుకు వెళ్లడం వల్ల భూమి లోపలి పొరల్లో నిక్షిప్తమైన అనేక పోషకాలను వెలికి తెచ్చి లభ్యత రూపంలో పంటలకు అందిస్తాయి. చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడుతాయి. భాస్వరం, గంధకం వంటి పోషకాల లభ్యత గణనీయంగా ఉంటుంది. సూక్ష్మ పోషకాలను పంట మొక్కలకు అందేటట్లు చేస్తాయి. పచ్చి రొట్ట పైర్లు ఎరువులు గానే కాకుండా పశువుల మేతగా కూడా ఉపయోగపడుతాయి.

**- పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుంది. అందుబాటులో జీలుగ విత్తనాలు.**



**- ఏవో చట్టర్జీ.**


పచ్చి రొట్టతో వ్యవసాయ భూమి సారవంతంగా తయారు అవుతుంది. గ్రామాల్లోని రైతులు పచ్చిరొట్ట సాగుపై దృష్టి సారించాలి. కలుపు మొక్కలను నివారించడానికి, భూసారం పెరగడానికి రైతులు విధిగా పచ్చిరొట్ట సాగు చేయాలి. పచ్చిరొట్ట వల్ల పశువుల పేడ కంటే పది రెట్లు ఎక్కువ భూమి సారవంతమై ఎరువుల వాడకం తగ్గుతుంది. పచ్చిరొట్ట ఎరువుతో గింజ గట్టిగా ఉంటుంది. ప్రతికూల పరిస్థితులను తట్టుకొని నిలబడుతుంది. రసాయనిక ఎరువుల వాడకం తగ్గడంతో ఆరోగ్యకర ఉత్పత్తులను సాధించవచ్చు. అన్ని గ్రామాల్లోని రైతులు పచ్చిరొట్ట సాగుపై ఆసక్తి చూపాలి. రైతులకు కావాల్సిన జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. జీలుగ సాగుతో రైతులు సహజసిద్ధంగా భూసారాన్ని పెంచుకొని లబ్ధిపొందాలి.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



కొత్తగూడెం, జూలై 3 – ప్రభాతవార్త: గురువారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ , పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై వీడియో కాన్ఫరెన్స్



కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 3 – ప్రభాతవార్త: కలెక్టరేట్ ఛాంబర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సెషన్‌కు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి, జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. పుల్లా రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర టీబీ విభాగం అదనపు కార్యదర్శి, జాతీయ ఆరోగ్య మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసంగించారు. క్షయవ్యాధి యొక్క 10 క్లాసికల్ లక్షణాల కోసం దుర్బల జనాభా, అధికప్రమాద సమూహాలను గుర్తించి పరీక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ కీలక ఆదేశాలు జారీ చేయబడ్డాయి. టీబీని నిర్మూలించడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతను అదనపు కార్యదర్శి పునరుద్ఘాటించారు. 2025 చివరి నాటికి టీబీ ముక్త్ భారత్ సాధించడానికి అన్ని జిల్లాలు చురుకుగా సహకరించాలని కోరారు.



# సివిల్ సర్వీసెస్ పరీక్షల సిద్ధమయ్యే వారి నుంచి శిక్షణ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ వారిచే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు 2026 సంవత్సరం కొరకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులకు హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో గల గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తుల కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైప్, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడునని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. మూడు లక్షలకు మించరాదని, అభ్యర్థులు హెచ్‌టీటీపీ: స్టడీసర్కిల్.సీజీజీ.జీవోవి.ఇన్‌లో లాగిన్ చేసుకొని గత నెల 14 నుండి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ లు చేసుకుంటున్నారని, ఈనెల నాలుగో తేదీ శుక్రవారం వరకు ఎవరైనా అభ్యర్థులు ఆన్లైన్ చేసుకోకపోతే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన అన్నారు. ఆన్లైన్ అప్లికేషన్ మరియు సూచనలు కొరకు హెచ్‌టీటీపీ://టీడబ్ల్యూడీ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్సైట్లో అందుబాటులో కలవని ఆయన తెలుపుతూ మరిన్ని వివరాల కొరకు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం లోని భవిత సెల్ నందు సంప్రదించాలని ఆయన సూచించారు.

# విష జ్వరాల నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 3 – ప్రభాతవార్త: జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో రాబోయే రోజుల్లో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ఆసుపత్రి సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఈరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల మందులు, రీఏజెంట్లు, టెస్టింగ్ కిట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు. వివిధ హోదాల్లో ఉన్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించి 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే అన్ని ఆసుపత్రులలో కావాల్సిన మందులు రీఏజెంట్లు ,మౌలిక వసతులు మరియు ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేసిన క్రమంలో రాబోయే రోజుల్లో రోగు లను ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రులలో ఎటువంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి తగిన పరిష్కారం ఏర్పాట్లు తాను చేస్తానని , అవసరమైన నిధులు మంజూరు కి ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ఆసుపత్రిలో ఇన్సులిన్, మలేరియా మందులు అందుబాటులో లేవని వాటి గురించి వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రాష్ట్ర అధికారులతో మాట్లాడి వాటిని అందుబాటులోకి తీసుకొనిరావడానికి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు . ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,ఫార్మసిస్టులు ,నర్సింగ్ సూపరింటెండెంట్ లు మరియు శానిటేషన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# ఖమ్మం నుండి ఇల్లందు వరకు ఫోర్ లైన్ రోడ్డు

-దేశంలోనే రోల్ మోడల్ గా రాష్ట్రంలో రహదా రుల అభివృద్ధి
-పేదలందరికీ ప్రభుత్వ పథకాలు
-రైతులు ఫామ్ ఆయిల్ సాగుపై మొగ్గు చూపాలి
-రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:**
ఖమ్మం నుండి ఇల్లందు వరకు ఫోర్ లైన్ రోడ్డును నిర్మించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో కా మేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభ ద్రం కుటుంబాన్ని గురువారం పరామర్శించిన అనంతరం అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, రైతులతో మంత్రి మాట్లాడారు. ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి అనుమ తు లు మంజూరైన ట్లు తెలిపారు. పేదలం దరికీ ప్రభుత్వం పథకాలను అందించి ఆదుకో వడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేయడం జరుగుతుంద న్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై మక్కువ చూపించాలని కోరారు .తద్వారా ప్రభు త్వప్రోత్సా హకాలను పొందాలని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు, రైతు భరోసా, భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ పథకాల అమలు, ఏజెన్సీ ప్రాంత సమస్యలను ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండల వ్యవసా య అధికారి బి.తారా దేవి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ.రవీందర్ లను అడిగి తె లుసుకుని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రా యల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, కమటం రామకృష్ణ, బొమ్మిడి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసి డెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, తోటకూరి శివ య్య, నల్లమోతు వెంకట నరసయ్య, మద్దిని నరసింహారావు, నల్లమోతు రవి, ఎల్లమద్ది నరసింహారావు, బాలబోయిన వేలాద్రి, దారా సుందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు నా గేంద్రబాబు, విజయ్, ఏపూరి మల్లికార్జున్, పుచ్చ కాయల కోటయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ, మాలోత్ బావ్ సింగ్, దొడ్ల వేణు, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొ న్నారు.



# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు

-అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ప్రభాతవార్త/ఖమ్మం :**
అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు సి.ఆర్.ఆర్.(ఎస్.సి.పి.) నిధులు 50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ..తొలి విడతలో గుడిసెల్లో ఉన్న నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాని పక్షంలో ప్రతిపాదనలు అందించాలని వెంటనే మంజూరు చేస్తామని, దశల వారీగా మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. గ్రామంలో గుడిసెలో ఉంటున్న వారి ఫోటోలు తీసుకొని రావాలని మంత్రి తెలిపారు. గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్ మండల నాయకులు దీప్లా నాయక్ బండి నాగేశ్వరరావు సంబంధిత అధికారులు, వేపకుంట్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భట్టి.. తుమ్మల కార్యాలయాలను ముట్టడించిన పి.డి.ఎస్.యూ విద్యార్థులు

పిడిఎస్‌యూ నాయకులఅరెస్ట్

**ఖమ్మం విద్యా విభాగం జూలై 3, ప్రభాత వార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు రావలసిన ఫీజుబకాయల విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండి చేయి చూపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై విద్యార్థులు రాజీలేని పోరాటానికి సిద్ధపడాలని పి డి యస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. పి డి యస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్, 8000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200ల కోట్లు బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుల కార్యాలయాలను ముట్టడించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు నాయకులను, విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు ఈ సందర్భంగా వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని వారు అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఎనిమిది వేల కోట్ల రూపాయల బెస్ట్ అవైలబుల్ రొండువందల కోట్లు ఫీజుబకాయలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని గత కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి రేవంత్ రెడ్డి సర్కార్ కు పడుతుందని వారు హెచ్చరించారు. ప్రభుత్వ కాలేజీ లో చదివివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వ విద్యాసంస్థల లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు పాస్సులు ఇవ్వాలన్నారు. నెల నెలా ప్రజాప్రతినిధులకి జీతాలు చెల్లించే ప్రభుత్వం విద్యార్థులకు ఎందుకు మొండి చేయి చూపిస్తుందని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వ హయాంలో రాష్టంలో విద్యారంగా పరిస్థితి ధరణంగా ఉందిఅని చెప్పినా ఏమాత్రం పట్టింపు లేని రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలన ఏవిధంగా అవుతుందని వారు అన్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ రాకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజులు చెల్లిస్తేనే ఇస్తామని ఒత్తిడి చేస్తున్నా ప్రభుత్వం నుండి ఏమాత్రం స్పందన లేకపోవడం బాధాకరమని రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్లక్షియం చేసి భవిష్యత్తులో ఎత్తివేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తుందని వారు తెలిపారు. నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు లు రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా నాయకులు వినయ్, కార్తీక్, పృథ్వి, సురేష్, నసీర్, చందు, అశోక్, ప్రసాద్, పేర్ల వెంకటేష్, నరేంద్ర ర్, వరుణ్, సంతోష్, అఖిల్ స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.






# జూనియర్ కళాశాలలో వసతుల కల్పన కోసం రూ .2.96 కోట్లు మంజూరు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 3, ప్రభాత వార్త:**



ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో వసతుల కల్పన కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 2. 96 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ ఇంటర్ బోర్డు కమీషనర్ కృష్ణ ఆదిత్య ఉత్తరువులు వెలువరించారు. కలెక్టరేట్ శ్రీజ, అదనపు కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, డి ఇ, పంచాయత్ రాజ్ , ఆర్టీసీ డిపారెట్మెంట్ వారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి నిధులను ఎలా వినియోగించుకోవాలో దిశా నిర్దేశం చేసారు. ఈ నిధులను ముఖ్యంగా రిపేర్లు, వాటర్ సప్లయ్యె, ఎలెక్ట్రిఫికేషన్ రిపేర్, సివిల్ రిపేర్లు, టాయిలెట్ రిపేర్లు, ల్యాబ్ మెటీరియల్ కొనుగోలుకు కళాశాల భవనం రంగులకు వినియోగించాలని తెలియజేశారు. ఈ పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పరివేక్షించాలని సూచించారు. ప్రిన్సిపాల్స్ పర్యవేక్షిస్తూ నిధులను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. బస్సులు విద్యార్థులు కళాశాల కు సకాలం లో హాజరు అయేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి డి ఐ ఇ ఓ కే.రవిబాబు, సి ఐ రామయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు డిజిటల్ వేయింగ్ మిషన్స్ వితరణ

వితరణ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం కార్పొరేషన్ జులై 3 ప్రభాత వా ర్త:**



చిన్నారులు, బాలింతలు, గర్భిణి స్త్రీల సౌకర్యం కోసం 46వ డివిజన్ పరిధిలోని ఏడు అం గన్వాడీ కేంద్రాలకు కార్పొరేటర్ కన్నం వైష్ణవితన జన్మదిన సందర్భంగా స్వంత ఖర్చులతో డిజిటల్ వేయింగ్ మిషన్స్ ని వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...తల్లి దండ్రులు వారి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అక్కడ వారికి సరైన పోషక పదార్థాలు అందిస్తారని, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తారని వారి సేవలను కొనియాడారు. వారి సూచన మేరకు చిన్నారులు, గర్భిణీల కు, బాలింతల సౌకర్యం కోసం ప్రతి కేంద్రానికి డిజిటల్ వేయింగ్ మిషన్స్ అందించామని, తద్వారా గర్భిణీ స్త్రీలకు అదే విధంగా పిల్లలు బరువు పరిశీలిస్తూ వారి ఎదుగుదలకు తగ్గట్టుగా బరువు చూసుకునేలా ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న కాలంలో భగవంతుని సహకారంతో మరింత సేవ చేస్తామని వారు తెలిపారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వీరభద్రమ్మ, సూపర్ వైజర్ సత్యశీల, అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, రమాదేవి, శ్రీలత, శోభ, రేణుక, సంధ్య, నాగమణి మరియు నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, షేక్ రజ్జి, బాల్దే నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, సెల్వం జ్ఞానేశ్వర్, గర్నకోటి కిషన్, గోనెల సునీత, స్థానిక మహిళలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి


**- ప్రభుత్వం ఇచ్చే మెనూ ప్రకారం ఆహారం అందజేయాలి**

**- ప్రతిహాస్టల్‌లో తప్పనిసరిగా వార్డెన్ అందుబాటులో ఉండాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :

పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలని, వర్షాకాలం నేపథ్యంలో హాస్టల్స్, స్కూళ్లలో శానిటేషన్ మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం పినపాక నియోజకవర్గంలోని సంక్షేమ, గురుకుల హాస్టల్స్, స్కూల్స్ వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం అందించే మెనూను



పిల్లలకు తప్పకుండా అందించాలన్నారు. ప్రతిహాస్టల్ ఆవరణంలో నీటి నిల్వలు ఉన్నట్లైతే వాటిని వెంటనే శుభ్రం చేసుకోవాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశమున్నందున వైద్యసిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. తప్పనిసరిగా వార్డెన్లు హాస్టల్ ఆవరణంలోనే నివాసం ఉండేలా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవసరాలున్నా, హాస్టల్ మరమ్మత్తులు చేయాలని తన దృష్టికి తేవాలన్నారు. సమస్యలు పరిష్కరించే విధంగా కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల సంక్షేమ, గురుకుల హాస్టల్స్ వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు రక్తదానం చేయాలి

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :

ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యతగా రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడినవారు అవుతారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కిగ్‌డమ్స్ కల్చర్ మినిస్ట్రీస్ వారి సహకారంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ మంజేకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీటీపీఎస్ నందు ఉద్యోగం చేస్తున్న ఎస్కె.అంజుమనారోబేగం సామాజిక సేవ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఎన్నోసార్లు యాక్సిడెంట్లు, ఆపరేషన్ల సమయాల్లో ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి రక్తం దొరకక ఎన్నో ఇబ్బందులుపడిన సంఘటనలు ఉన్నాయన్నారు. అందుకే రక్తదాన శిబిరాన్ని రక్తదానం చేసి ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని కాపాడాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



**- రోగులపట్ల ఆప్యాయంగా మెలగాలి**

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులను కలిసి వారి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యసిబ్బంది ఆప్యాయంగా మెలగాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని శానిటైజేషన్ తరచూ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, చైతన్యనాయుడు, కూచిపూడి బాబు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనంకోసం మనం ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :

ఇటీవల కరకగూడెం మండలం చొప్పాల గ్రామానికి చెందిన జాడి వరుణ్‌తేజ్ 5సంవత్సరాల వయస్సుగల బాలుడు అనుకోకుండా కూల్‌డ్రింక్ అనుకొని పురుగుల మందు తాగి హైదరాబాద్ నీలోఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున వైద్యఖర్చుల నిమిత్తం మణుగూరుకు చెందిన జనంకోసం మనం స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో వాసిరెడ్డి పవన్‌కుమార్



రూ.15వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

**- మురళీమ్యాన్‌పవర్ సెక్యూరిటీ ఏజెన్సీపై కఠినచర్యలు తీసుకోవాలి**

**- సింగరేణి యాజమాన్యమే పూర్తిబాధ్యత వహించాలి**

**- సామాజిక కార్యకర్త కర్నె రవి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :



మణుగూరు ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీ మురళీమ్యాన్‌పవర్ సెక్యూరిటీ ఏజెన్సీ ఆదివాసీ గిరిజన యువకుని నిండు ప్రాణాన్ని బలితీసుకుందని మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ఆయన గురువారం పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్న పూనెం సంప్రీత్ మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమాయక ఆదివాసీ యువకుడు సంప్రీత్‌కు సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీలో ఉద్యోగం ఇప్పిస్తామని దళారులు రూ.1.50లక్షల డబ్బులు తీసుకొని మోసం చేయడంతోనే సంప్రీత్ మనస్తాపంతో పురుగులమందు తాగి చనిపోయాడన్నారు. ఇప్పటికే ప్రైవేటు సెక్యూరిటీ నిర్వాహకులపై సింగరేణి ఏరియా జీఎం, అధికారులకు ఫిర్యాదుచేసినా నిర్లక్ష్య ధోరణితో నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారన్నారు. సింగరేణి సెక్యూరిటీ ఉద్యోగాల పేరుతో యువతను మోసంచేసే వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మురళీమ్యాన్ పవర్ ప్రైవేటు సెక్యూరిటీ నిర్వాహకులపై క్రిమినల్‌కేసులు నమోదుచేసి తక్షణమే కాంట్రాక్టును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు.

**- యాజమాన్యమే బాధ్యత వహించాలి**

పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు పూనెం సంప్రీత్‌కు సింగరేణి సంస్థలో ప్రైవేటు సెక్యూరిటీగార్డు ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన మ్యాన్‌పవర్‌సప్లై కాంట్రాక్టర్ మురళీమ్యాన్‌పవర్ ఏజెన్సీకి చెందిన సూపర్వైజర్ అమరేందర్‌రెడ్డితో పాటు మరో ముగ్గురిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదుచేసి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని మణుగూరు మండల సీపీఎం కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆదివాసీ యువకుని మరణానికి సింగరేణి యాజమాన్యమే బాధ్యతవహించి మృతుని కుటుంబానికి పూర్తిన్యాయం చేయాలన్నారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం మురళీమ్యాన్‌పవర్ ఏజెన్సీని కాంట్రాక్టును రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి రూ.50లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఎస్వోటూ జీఎంను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.


**- క్రిమినల్ కేసులు నమోదుచేయాలి**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదుచేయాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఆదివాసీ గిరిజన యువకుడు సంప్రీత్ మృతికి కారణమైన మురళీమ్యాన్‌పవర్ సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్టును వెంటనే రద్దుచేయాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. నిరుద్యోగ యువకుడు సంప్రీత్ చనిపోవడానికి ప్రైవేటు సెక్యూరిటీ నిర్వాహకులే ప్రధాన కారణమని, మృతుడు ఆత్మహత్య లేఖలో కూడా పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.




## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఎస్పై మేడా ప్రసాద్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :



ఇటీవల బూర్గంపాడు ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన ఎస్పై మేడా ప్రసాద్ గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :



మణుగూరు మండలం శ్రీశ్రీనగర్ గ్రామంలో అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందిన ఊకే లక్ష్మి కుటుంబానికి మణుగూరు మండల సేవాలాల్‌సేన కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా నిర్మల, గుగులోత్ రమేష్, ఇస్లావత్ ద్వాలి, గుగులోత్ రవికుమార్, గుగులోత్ కవిత, కోటియా, బానోత్ శాంతి, భూక్యా నాగేశ్వరరావు, రాము, రోజా, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 03 :



ఈ నెల 9వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మికసంఘాల నాయకులు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్‌కోడ్స్‌ను తీసుకురావడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఇందుకు నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసేవిధానాలను కార్మికవ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె తలపెట్టినట్లు ఈ సమ్మెలో కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆర్.లక్ష్మీనారాయణ, వెలగల్లి జాన్, ఆర్.మధుసూదన్‌రెడ్డి, గద్దం వెంకటేశ్వర్లు, రాయల భిక్షం, కొత్తపల్లి సీతారాములు, బోశెట్టి సంపత్, సతీష్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో తడిసిన పుస్తకాలు?

ఇల్లందు టౌన్, జులై 3, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు అధికారులు నిర్లక్ష్యంతో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి ముద్దయినట్లు తెలిసింది. ఇల్లందు మండల విద్యా వనరుల కేంద్రం ( ఎం ఆర్ సి) లో సరైన వసతులు లేకపోవడంతో పాఠ్య పుస్తకాలు చల్లా చదురైనట్లు సమాచారం. వర్షాలు కురుస్తున్న సమయంలో ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఈ ఘటన అర్థమవుతున్నదనీ పలువురు అభిప్రాయపడుతున్నారు. పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నది. అయితే పుస్తకాలు తడిసి పనికి రాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి పేద విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలిగించే విధంగా




వ్యవహరించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## చంద్రబాబుపై బురద జల్లడం సరికాదు..

ఇల్లందు అర్బన్, జులై 3, ప్రభాతవార్త

రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ చంద్రబాబు నాయుడు బూచిగా చూపిస్తూ బురద జల్లడం బిఆర్ఎస్ పార్టీకి తగదని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బనకచర్ల పేరుతో ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలుగు రాష్ట్రాలు పోటీపడి అభివృద్ధి చెందాలని, తెలుగు ప్రజలు నెంబర్ వన్ పొజిషన్ లో ఉండాలని చంద్రబాబు ఆశిస్తున్నారని తెలిపారు. ఇలాంటివి వ్యాఖ్యలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవడం బాధాకరమన్నారు. బనకచర్ల విషయంలో బిఆర్ఎస్ పార్టీ కేవలం చంద్రబాబునాయుడు,రేవంత్ రెడ్డిలను బూచిలుగా చూపిస్తూ ఇక్కడ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నది అన్నారు. ఇప్పటికైనా




ఏపీ సీఎం చంద్రబాబు, టీడీపీ పార్టీపై చేస్తున్న అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు పాలమూరు బాలకృష్ణ, కార్యదర్శి దేశావత్ శ్రీహరి, నాయకులు ఆయ్యోరి నాగరాజు, కంది రవి, శ్యామ్ తివారి, కారు నరసన్న, నవీన్, రాజేష్ తదిరులు పాల్గొన్నారు.

## మేకపాల ఉత్పత్తి, విక్రయ కేంద్రాల ఏర్పాటు అవసరం

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 3 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖాధికారి, మండల స్థాయి పశువైద్యాధికారులు, జిల్లా వెటర్నరీ వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని గిరిజన గ్రామాలలో గిరిజనులు, మహిళల వద్ద ఉన్న మేకల సంతతిని అభివృద్ధి చేసి అధిక పాల దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మేకపాల విశిష్టతను ప్రజలకు తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మేకపాల నుండి పెరుగు, మజ్జిగ, జున్ను, పన్నీరు, చీజ్ వంటి ఉత్పత్తులను తయారు చేసి వినియోగించే పద్ధతులపై గిరిజనులు మరియు మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా, మేకపాలను ప్రోత్సహించడం ద్వారా మేకలు అడవుల్లో లభించే ఆకులు, చెట్లు మేతగా తీసుకోవడం వలన అడవులను రక్షించవచ్చని, అడవులు మనలను రక్షిస్తాయని కలెక్టర్ తెలిపారు. మేకల



మేత కోసం అవసరమైన మొక్కలను నాటడం ద్వారా అడవుల అభివృద్ధి జరగగలదని, దీని వల్ల గిరిజనులు, మహిళలు, సమాజం మొత్తానికి లాభం చేకూరుతుందని వివరించారు. జిల్లా ప్రజలకు ఆరోగ్యకరమైన మేకపాలను అందించడానికి ప్రత్యేకంగా మేకపాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వీటి మార్కెటింగ్ ద్వారా గిరిజనులు మరియు మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఇకపై గిరిజనులు మరియు మహిళలను బాతులు, కౌజు పిట్టల పెంపకంపై కూడా ప్రోత్సహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ చర్యల ద్వారా ఆదివాసీ కుటుంబాలు మరియు మహిళలు ఆర్థికంగా లాభపడడమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహారం పొందగలరని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి, మండల స్థాయి పశువైద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు జన జీవన ప్రవంతిలో కలవాలి

**- కాలం చెల్లిన సిద్ధాంతాలు అభివృద్ధిని దూరం చేస్తాయి**

**- ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

కరకగూడెం, ప్రభాతవార్త:




జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మండలంలోని కొత్తూరు వలస ఆదివాసీ గ్రామం, గుత్తి కోయ గ్రామం మరియు చొప్పాల గ్రామాల్లో కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక విద్యార్థులు, విద్యార్థినిలకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఏడుల్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్ఐ పి.వి .ఎన్ రావు మాట్లాడుతూ, ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని స్పష్టంచేశారు. ప్రజలు ప్రభుత్వానికి తోడుగా ఉండి అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మావోయిస్టుల సిద్ధాంతాలు కాలం చెల్లినవని, యువత చదువు ద్వారా ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకుండా, అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలన్నారు. అలా కాకపోతే అనవసరంగా కేసులు, జైలు శిక్షలు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## వంగల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే ఘన నివాళి

ఇల్లందు అర్బన్, జులై 4, ప్రభాతవార్త :



సింగరేణి సంస్థలలో సీనియర్ పర్సనల్ మేనేజర్, కొత్తగూడెం సత్తుపల్లి ఎస్ అండ్ పి సి సెక్యూరిటీ ఆఫీసర్గా పనిచేస్తున్న వంగల శ్రీను ఇటీవల అకాల మృతి చెందగా గురువారం ఆయన దర్శన కర్మల కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించిన ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మడత వెంకట్ గౌడ్ ముఖ్య అనుచరులు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యదర్శిపై దాడికి నిరసన

ఇల్లందు టౌన్, జులై 3, ప్రభాతవార్త:



మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి. సుచిత్ర మాట్లాడుతూ మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శిపై దాడికి పాల్పడడం దారుణం అన్నారు. అధికారులపై దాడులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. తక్షణమే దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి ఈ. నరేశ్ కుమార్, సూపరింటెంట్ వి. శ్రీనివాసరావు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది రంజిత్, మునీర్, మధు, లక్ష్మీ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పది మంది తహసీల్దార్లు, నాయబ్ తహసీలార్లకు బదిలీలు

కొత్తగూడెం, జులై 3 - ప్రభాతవార్త:

జిల్లాలో వివిధ మండలాల్లో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు పది మందిని బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా రమేష్‌ను గుండాల తహసీల్దార్‌గా బదిలీ చేశారు. బూర్గంపాడు తహసీల్దార్ శిరీషను లక్ష్మీదేవిపల్లికి, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్‌ను బూర్గంపాడుకు బదిలీ చేశారు. ఆర్డీవో కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా ఉన్న శ్రీనివాస్ యాదవ్‌ను ఆళ్లపల్లికి, అక్కడ విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసీల్దార్ అనూషను పినపాకకు బదిలీ చేశారు. పినపాక నాయబ్ తహసీల్దార్ గోపాలకృష్ణను గుండాలకు, అక్కడ విధులు నిర్వహిస్తున్న నాయక్ తహసీల్దార్ తిరుమలను ఆళ్లపల్లికి బదిలీ చేశారు. లక్ష్మీదేవిపల్లి నాయబ్ తహసీల్దార్ రంగాప్రసాద్‌ను పాల్వంచ కాంతనపల్లి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి, అక్కడ విధులు నిర్వహిస్తున్న శంకర్‌రావును లక్ష్మీదేవిపల్లికి బదిలీ చేశారు. కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా ఉన్న స్వాతిబిందును ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంకు బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు వెంటనే తమకు కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 3 ప్రభాతవార్త:





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. బిడ్డలకు మేనమామగా వ్యవహరిస్తూ, మొత్తం 47 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద కుటుంబాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వేలాది కుటుంబాల ఆశలు నెరవేర్చుతుందన్నారు. అలాగే, సామాన్యుడి వివాహ ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కుటుంబానికి పెద్ద దిక్కుగా మారాయని ఆయన అన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 92 చెక్కులను (రూ.92,10,672 విలువైనవి) ఎమ్మెల్యే జారె పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 14 మంది లబ్ధిదారులకు రూ.4,78,500ల తక్షణ సహాయం అందించడం జరుగుతోందని వివరించారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల మేలు అందేలా తన నియోజకవర్గంలో చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, రాంబాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 3 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జ్యూలై 7న నిర్వహించబోయే ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జి ములకలపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని ఎమ్మార్పీఎస్ దిమ్మెలు నిర్మించాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి ఫలితాలు సాధించుకున్నామని ఈ ఫలితాన్ని గ్రామస్థాయి వరకు మన జాతి బిడ్డలకు వంద ఏళ్ల భవిష్యత్తు ఉండే విధంగా పోరాట ప్రస్థానం జరిగిందని అన్నారు. అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కమిటీలు పునర్నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొల్లేటి ఫకీరయ్య మాదిగ, గాలంకి అశోక్ మాదిగ, వేల్పుల నాగ మహేశ్వర రావు మాదిగ, వేల్పుల సుదర్శన్ మాదిగ, పెంబుల ప్రసాద్ మాదిగ, గుల్ల ఏసు మాదిగ, తగరం శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షకు మద్దతు

దమ్మపేట రూరల్, జూలై 3 ప్రభాతవార్త :





మండల కేంద్రంలోని తుడుం దెబ్బ నాయకులు తంబళ్ల రవి, తుడుం దెబ్బ అధ్యక్షులు సున్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్టాండ్ ఆవరణలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షకు అశ్వరావుపేట నియోజకవర్గ ఆదివాసీ నాయకులు సోయం వీరభద్రం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్షణమే అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డిపో మేనేజర్, రీజనల్ మేనేజర్, సంబంధిత రవాణా శాఖ మంత్రి స్పందించి వెంటనే దమ్మపేట బస్టాండ్ లో బంకు నిర్మాణాన్ని ఆపాలని, ప్రజల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్ ను యధావిధిగా కొనసాగించాలని సత్తుపల్లి, పాల్వంచ, అశ్వరావుపేట బస్ సర్వీసులను ఏర్పాటు చేయాలని సోయం వీరభద్రం డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా బంకు నిర్మాణం చేపడితే ఉద్యమం చేపడతామని తెలిపారు.

# విద్యుత్ కోతలతో ప్రజల ఇక్కట్లు

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

దమ్మపేట, జ్యూలై 3 ప్రభాతవార్త:



అనధికార విద్యుత్ కోతలతో జనం అల్లాడుతున్నారు. పగలు లేదు, సాయంత్రం లేదు, రాత్రి లేదు ఏదో ఒక సమయంలో ఎప్పుడు విద్యుత్ సరఫరా నిలిచిపోతోందో తెలియని పరిస్థితి నెలకొన్నది. వానొచ్చినా.. గాలి కొట్టినా.. కరెంట్ కట్. కరెంటు ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో.. పోతే మళ్లీ ఎప్పుడు వస్తుందో అర్థం కాని అయోమయ పరిస్థితులు దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్నాయి. పగటిపూట కరెంట్ పోయినప్పటికీ అటుఇటుగా సర్దుకుంటున్న ప్రజలు రాత్రి పూట కరెంట్ పోతే మాత్రం ఉక్కపోత, దోమలబెడదతో జాగారం చేయాల్సి వస్తోంది. ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం విద్యుత్ కోతలు ఉంటున్నాయి. అనధికార కోతలతో ప్రజలు అల్లాడుతున్నా విద్యుత్ శాఖ అధికారులకు పట్టడంలేదు. విద్యుత్ సరఫరాలో అనేక లోపాలు ఉన్నప్పటికీ బిల్లులు మాత్రం వేలకు వేలు వస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ఎక్కడా కోతలు లేవు.. మరమ్మతుల సమయంలో మాత్రం సరఫరాలో అంతరాయం కలుగుతుంటుందని చెప్తున్నారు. ప్రస్తుతం కరెంటు ఎందుకు తీస్తున్నారు.. ఎప్పుడు తీస్తారు.. ఎప్పుడు ఇస్తారు.. ఫోన్ చేస్తే సమాధానం చెప్పేవారు లేరని పలువురు ఆరోపిస్తున్నారు. సరైన జవాబు దారితనం ప్రస్తుతం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ చీటికిమాటికి కరెంట్ కోతలు ఎందుకు విధిస్తున్నారో ఎవరికీ అర్థం కావటం లేదు.



మబ్బుపట్టి ఈదురు గాలి మొదలైతే చాలు కరెంట్ పోవడం సర్వసాధారణంగా ఉంటుంది. అలా పోయిన కరెంటు తిరిగి ఎప్పుడు వస్తుందో ఎవరూ చెప్పడంలేదు. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉంటున్నాయి. కరెంట్ కోతలతో విషపురుగుల భయం పట్టుకుంది. దీంతో ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ కోతలు లేకుండా ప్రజలకు విద్యుత్ సరఫరా అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# తుడుందెబ్బ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

దమ్మపేట, జ్యూలై 3 ప్రభాతవార్త:



అన్యకాంతమైన ప్రభుత్వ భూములను సర్వే చేసి భూమి లేని నీరు పేదలకు పంచాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు తుడుం దెబ్బ దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీను మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 15000 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యకాంతం అయి ఉన్నదని, ప్రభుత్వ భూములపై భూ బకాసురులు పాగావేసి ఉన్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం 5వ షెడ్యూల్ ఏరియా, 1/70 యాక్ట్ అమలులో ఉన్న ఏరియాలో భూ అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన కబ్జా రాయుళ్ల పై చర్యలు తీసుకోవాలి కోరారు. అదే విధంగా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి భూమి లేని నీరు నిరుపేదలకు పంచాలని, దమ్మపేట మండలం ముష్టిబండవడ్లగూడెం గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 114 భూమిలో సుమారు 2వేల ఎకరాలకు పైన కబ్జాకు గురై ఉందని అన్నారు. గుట్టలను, కొండలను పిప్పి చేస్తూ వ్యవసాయ భూములుగా మారుస్తున్నా అధికారులలో ఎలాంటి స్పందన లేదు ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా స్పందన లేదు కావున అధికారులు స్పందించి అన్యాక్రాంత భూములను గుర్తించి నిరుపేదలకు పంచాలని కోరారు.

# నియోజకవర్గ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

**- నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి**

దమ్మపేట, జ్యూలై 3 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. గురువారం దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో మంత్రి నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజవర్గం అందంగా తీర్చిదిద్దాలని, సమస్యలు ఉంటే ఎమ్మెల్యే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్ళాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్లు, సెంట్రల్ లైటింగ్, చెరువులు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉన్న అశ్వారావుపేట ను తెలంగాణ గుమ్మంగా తీర్చి దిద్దాలని తుమ్మల కోరారు. అశ్వారావుపేట, దమ్మపేట తహసీల్దార్లు, విధ్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, అటవీ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖ శాఖ అధికారులు, ఆయిల్ ఫెడ్ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగ ప్రసాద్, కె వి సత్యనారాయణ, మన్యం అప్పారావు, ఎర్ర వసంతరావు, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజలకు ఫేస్2 సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్ష

వైరా,జులై03,ప్రభాతవార్త:



కలెక్టర్, డిఎంహెచ్వో ఆదేశానుసారం 40 సంవత్సరాలలోపు ఉన్న గిరిజన ప్రజలకు ఫేస్2 సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయడం జరుగుతుంది. మొదటి ఫేస్‌లో 500 మందిని స్క్రీనింగ్ చేయడం జరిగింది. అందులో ముగ్గురికి సికిల్ సెల్ ఎనీమియా ఉన్నట్లుగా గుర్తించారు. రెండో ఫేస్‌లో భాగంగా గురువారం తాటిపూడి గ్రామంలో ఫేస్‌లో భాగంగా స్క్రీనింగ్ పరీక్ష మొదలుపెట్టడం జరిగింది. రెండో ఫేస్‌లో మండలవ్యాప్తంగా ఇప్పటివరకు ఒకరికి సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్ష పాజిటివ్ వచ్చింది. మండలవ్యాప్తంగా ఉన్న పది హెల్త్ సబ్ సెంటర్‌లో మొత్తం 1315 వది గిరిజన ప్రజలకు ఈ టెస్ట్ చేయడం జరుగుతుంది. పాజిటివ్ వచ్చిన వ్యక్తులకు నిర్ధారణ కొరకు రక్త పరీక్షా నమోనాలను టిహబ్‌కి పంపించి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహర్ష, ఎంఎల్‌హెచ్‌పి అక్షిత, విజయ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల వలన రైతులకు ప్రయోజనాలు అనేకం

**- కామేపల్లి ఏవో తారా దేవి**

కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:



పచ్చిరొట్ట ఎరు వుల వినియోగం వలన రైతులకు అనేక ప్రయో జనాలు ఉంటాయని కామేపల్లి మండల వ్యవ సాయ అధికారి బి.తారా దేవి అన్నారు.వ్యవసా య శాఖ ద్వారా 50 శాతం రాయితీపై పంపిణీ చేసిన జీలుగులు వేసిన రైతు తమినీ సీతయ్య పొలాన్ని గురువారం ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా పచ్చి రొట్ట ఎరువుల ఉపయోగాల ను రైతులకు వివరించారు.విత్తన మోతాదు 12 నుంచి 15 కిలోలు ఎకరానికి సరిపోతుందని,40 నుంచి 45 రోజుల దశలో రోటవేటర్ సహాయం తో భూమిలో కలియ దున్నాలని సూచించారు. 100 కిలోల సూపర్ కుళ్ళదానికి వేయాలని,సు మారుగా 30 నుంచి 35 కిలోల నత్రజని ఎకరా నికి అందుతుందని తెలిపారు.తుంగ,గరిక వంటి కలుపు మొక్కలను అడ్డుకుంటుందని,భూమి కో తను చౌడును నివారిస్తుందని అన్నారు.జింక్, మాంగనీస్ వంటి సూక్ష్మ పోషకాలను అందిస్తుం దని ఆమె తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బియ్యం వితరణ


కారేపల్లి జులై 3 ప్రభాతవార్త:



సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి అమీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో, గురువారం వారి దశదిన కర్మలకు క్వింట (100 కేజీల) బియ్యంను స్థానిక ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ,వారి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ, స్థానిక గ్రామ శాఖ ఆధ్వర్యంలో వితరణ చేశారు. వారి కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ, ఎస్టీ సెల్ నాయకులు భీముడు నాయక్, కాంగ్రెస్ నాయకులు బొడ సెట్రం, రెడ్డబోయిన శ్రీను, గూగులోత్ రాజు, రెడ్డబోయిన జగ్గయ్య,సీపీఎం జిల్లా కమిటీ నాయకులు దాసరి మల్లయ్య, డాక్టర్ రఫీ,భూక్యా మాన్సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ బాబు, డాక్టర్ మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చకాయల వీరభద్రంను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కామేపల్లి, జూలై 3 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం తాళ్లగూ డెం గ్రామంలో ఖమ్మం నియోజ కవర్గం పిసిసి సభ్యులు,ఓబిసి జిల్లా అధ్యక్షులు,కామేపల్లి సొ సైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం తల్లి అచ్చమ్మ ఇటీవ ల మృతి చెందిన సమాచారం తెలుసుకొని వారిని వారి కు టుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్, సహకార, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గురువారం పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా అచ్చమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్,గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరా వు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, కమటం రామకృష్ణ, బొమ్మిడి శ్రీనివాస్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఏవో బి.తారా దేవి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ, మాజీ ఎంపిటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ రెడ్డి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకు ల హనుమంతరావు, తోటకూ రి శివయ్య, నల్లమోతు వెంకట నరసయ్య, మద్దిని నరసింహా రావు, నల్లమోతు రవి, ఎల్లమద్ది నరసింహారావు, బాలబోయిన వేలాద్రి, దారా సుందర్ రావు, పంచాయతీ కార్యదర్శు లు నాగేంద్రబాబు, విజయ్, ఏపూరి మల్లికార్జున్, పుచ్చకా యల కోటయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ, మాలోత్ బావ్ సింగ్, దొడ్ల వేణు, చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధికై పొంగులేటికి కాంగ్రెస్ నాయకుల వినతి

కారేపల్లి జులై 3 ప్రభాతవార్త:



సింగరేణి మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి , పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపి ,వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ సింగరేణి మండలంలో గ్రామాలలో అంతర్గత రోడ్లు, పారిశుద్ధం, తాగునీరు వంటి సమస్యలు ఉన్నాయనీ, వాటిని పరిష్కరించడంతో పాటు, మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి సుముఖత వ్యక్తం చేశారని తిరుపతిరావు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావుతో పాటు ఎండి యాకుబ్ అలీ, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## తల్లాడ మండల మహా సభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్‌కుమార్**


తల్లాడ, జులై 03, ప్రభాతవార్త :



ఈ నెల 6వ తేదీన నిర్వహించే తల్లాడ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రమైన తల్లాడలో మండల కార్యదర్శి ఒర్సు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూరు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన ఉత్సాహం తోటి ముందుకు సాగుతున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ముందుకు సాగే విధంగా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు నరసింహారావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయప్ప, పఠాన్ మదార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా,జులై03,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి కళ సాకారం చేయాలని ఉద్దేశనయంతో ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో నివాస గృహం లేకఉండా నివసించకూడదని ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాహుల్‌గాంధి ఆలోచన విధానాన్ని పెద్దలు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆలోచన విధానాలతో రాష్ట్రంలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో అధిక సంఖ్యలో పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడంతో పాటు రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, బిడికె.రత్నం, దార్న రాజశేఖర్, కొప్పురావూరి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన నూతన సీఐ శ్రీహరి..

సత్తుపల్లి జూలై 3 (ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మలపల్లి శ్రీహరి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన టి కిరణ్ హైదరాబాద్ ఐజి ఆఫీస్కు అటాచ్ చేస్తూ ఆదేశాలు రావడంతో ఈ స్థానంలో ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ లో సీఐ గా పనిచేస్తున్న శ్రీహరిని ఇక్కడ నియమించడం జరిగింది. ఈ మేరకు నూతన సీఐ తుమ్మలపల్లి శ్రీహరి పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.




## మట్ట ఆశా వర్ధంతి వేడుకలు...

### - క్యాంప్ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి జూలై 3 (ప్రభాతవార్త:





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తన కుమార్తె స్వర్గీయ మట్ట ఆశా వర్ధంతి వేడుకలను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు జరుపుకున్నారు. ఆశ చిత్రపటానికి తల్లిదండ్రులు పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి, కల్లూరు ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్ లు ఆశ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో వారు మొక్కలు నాటారు. ముందుగా స్వర్గీయ ఆశ సమాధి వద్ద తల్లిదండ్రులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, వారి కుటుంబీకులు హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే తల సేమియా( రక్తహీనత) వ్యాధితో మృతి చెందిన మట్ట ఆశా లాంటి వ్యాధి ఏ పిల్లలకు రాకూడదని తల్లిదండ్రులు ఆశ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి, ఆశ బ్లడ్ బ్యాంకు ను కాంగ్రెస్ నాయకులు ఆశస్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏర్పాటు చేసి ఎంతోమందికి రక్తదానం చేస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సాధిఖ్ అలీ జ్ఞాపకార్థం పాఠశాలలకు డెస్క్ల వితరణ

కల్లూరు, జూలై 03, (ప్రభాతవార్త:



తోపుదు బండి సంస్థ డైరెక్టర్ కీ.శే. సాధిఖ్ అలీ జన్మదినం సందర్భంగా ఆ సంస్థ అధినేత్రి ఉషా సాధిఖ్ అలీ ఆధ్వర్యంలో సుమారు నాలుగు లక్షల రూపాయలు విలువ చేసే డెస్క్లను గురువారం మండల పరిధిలోని కొర్లగూడెం పాఠశాలకు 16 డెస్క్లు, ఎన్ఎస్పి పాఠశాలకు 18 డెస్క్లు, ఖాన్ఖాన్ పేట 21 డ్యూయల్ డెస్క్లను వితరణ చేశారు. కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఎఎంసి చైర్మన్ భాగం నీరజా దేవి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాధిఖ్ అలీ కుటుంబ సభ్యులు కిషోర్ దత్, ఆశా మేడం, అన్నపూర్ణ, పాఠశాల హెచ్ఎం అమర్లపూడి చక్రవర్తి, గ్రామ పెద్దలు మట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయండి...

### - జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: జేఏసీ

సత్తుపల్లి జూలై 3 (ప్రభాతవార్త :



కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు మేరకుజూన్ 9న జరుగు దేశ వ్యాప్తి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు జేఏసీ పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా నీలం రామచంద్రయ్య భవనంలో గురువారం జరిగిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని వారన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విఘ్నం చేసే చర్యలకు ప్రతిఘటన ఇచ్చేందుకు బిజెపి ప్రభుత్వం కోరుకుంటుందని కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కూడ్లను ముందుకు తెచ్చిందని పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ను చట్టబద్ధం చేసిందని రెగ్యులర్ ఉద్యోగాలు ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చి పెట్టిందని ఈ లేబర్ కోడ్లు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మిక సంఘటితశక్తిని బలహీనపరుస్తుందని వారు ఆరోపించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మరల పునరుద్ధరించడం కోసం బిజెపి తీవ్రమైన ప్రయత్నాలు జరుపుతుందని, నూతన మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చి రైతాంగానికి నష్టం చేసే విధంగా సోమనాథ్ సిఫారసులను పక్కనపెట్టి అమలు చేయడం కోసం ప్రయత్నం జరుపుతుందని దీని వ్యతిరేకంగా ప్రజల పోరాడాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా కోశాధికారి ఆమర్లపూడి శరత్, ఏ ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామక్రిష్ణ, సి ఐ టి యు జిల్లా నాయకులు కోలికపోగు సర్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా నాయకులు పందు, శ్రీను, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యోబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకులు పోట్రు చక్రి జన్మదిన వేడుకలు

కల్లూరు, జూలై 03, (ప్రభాతవార్త



కాంగ్రెస్ యువ నాయకులు, మృదు స్వభావి, స్నేహ శీలి, సేవాతత్పరులు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్, కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్రావు తనయుడు పోట్రు చక్రి జన్మదిన వేడుకలను గురువారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ నవ్యకాంత్, హాస్పటల్ సిబ్బంది పోట్రు చక్రి ఆయురారోగ్యాలతో, నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, మార్కెట్ కమిటి డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, యువ నాయకులు ఆలకుంట నరసింహారావు, ఆలయకమిటి చైర్మన్ దారా రంగ, నల్లగట్ల పుల్లయ్య, గూడ జోజి, షేక్ ఉస్మాన్, తురాబ్ అలీ, దామాల రాజు, దామాల సురేష్, బైర్ల కాంతారావు, జిల్లెళ్ళ కృష్ణారెడ్డి, బాబురావు, బాల శౌరి, పొన్నూరు వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, చక్రి అభిమాన సంఘం వారు పాల్గొన్నారు.



## మందపాటి కుటుంబాన్ని పరామర్శించిన, ఎమ్మెల్యే, మంత్రి పొంగిలేటి సతీమణి

సత్తుపల్లి జూలై 3 (ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం గౌరు గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్



నాయకులు మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి మాతృమూర్తి కోటమ్మ ఇటీవల మృతి చెందారు. గౌరు గూడెం గ్రామంలో ఆయన స్వగృహంలో గురువారం కోటమ్మ దశ దిన కర్మలు కు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి, తోపాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలరాణి, మందపాటి పద్మావతి జ్యోతి, చల్లగుండ్ల నరసింహారావు, మలిరెడ్డి మురళి రెడ్డి, హాజరై కోటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# స్వాతంత్ర సమరయోధురాలు కొమ్మినేని లక్ష్మీబాయమ్మ మృతి

**- వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు ప్రముఖులు ఘనంగా నివాళ్ళులు**

**నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త :**

ఆరెగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు కొమ్మినేని లక్ష్మీబాయమ్మ గురువారం అనారోగ్యంతో స్వగృహం నందు మృతి చెందారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బి ఆర్ ఎస్ నాయకులు



చాగంటి మధుసూదనరావు మృతురాలు కొమ్మినేని లక్ష్మీబాయమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని లక్ష్మీబాయమ్మ భౌతిక కాయం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రత్యేక శిబిరం విజయవంతం..

**- పీఎం ధర్తీ ఆభాజన్ భగీరథీ**

**- అభియాన్ పథకంలో భాగంగా నిర్వహణ**

**కూసుమంచి, జులై 3 (ప్రభాతవార్త) :**

గోరీలపాడుతండా గ్రామపంచాయతీ పరిధిలోని చాంప్లతండా నందు ప్రధానమంత్రి ధర్తీ ఆభాజన్ భగీరథీ అభియాన్ పథకంలో భాగంగా గురువారం ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు, ఎఫ్ఆర్ఏ టీటీలు, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్డ్, కిసాన్ క్రెడిట్ కార్డులు, బ్యాంకు రుణాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, జనన తేదీ ధృవీకరణ పత్రాలు, ఎస్ హెచ్ జీ మహిళా రుణాలు, ఆరోగ్య శ్రీ కార్డ్, ఇంటర్నెట్ సౌకర్యం, ఆరోగ్య శిబిరాలు, రైతు భరోసా మొదలైన వాటి కోసం



ఎస్టీ లబ్ధిదారుల వ్యక్తిగత హక్కులపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది. సదరు వ్యక్తుల నుండి దరఖాస్తులు కూడా తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెచ్ డబ్ల్యూవో నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పీడీఎంవో స్వప్న, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమ, కరెంట్ లైన్ ఇన్ స్పెక్టర్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్, ఎఫ్ఏ ధర్మ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలి..

**- జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య**

**- ఎరువులు, విత్తన దుకాణదారులతో సమావేశం**

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**- కూసుమంచి రైతువేదికలో కార్యక్రమం**

**- గుర్వాయిగూడెంలో పెసర, పత్తి పంటల పరిశీలన**

**కూసుమంచి, జులై 3 (ప్రభాతవార్త) :**



విత్తన, ఎరువుల డీలర్లు నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య అన్నారు. కూసుమంచి మండల కేంద్రం కూసుమంచి రైతువేదికలో ఏర్పాటు చేసిన ఎరువులు, పురుగుమందుల, విత్తన డీలర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



డీలర్లు అందరూ విత్తన చట్టం, పురుగుమందుల చట్టం, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్లకు లోబడి వ్యాపారం చేయాలని, నిబంధనలను ఎవరు అతిక్రమించవద్దని సూచించారు. రైతులకు నానో యూరియా, నానో డీఏపీపై అవగాహన కల్పించాలని, వాటి ద్వారా కలిగే ఉపయోగాలను రైతులకు వివరించాలని సూచించారు. ఎరువుల డీలర్లు అందరూ తప్పనిసరిగా రైతు వారీగా యూరియా రిజిస్టర్లు పొందుపరచాలని సూచించారు. ఎరువుల విక్రయం కేవలం పీవోఎస్ మెషిన్ ద్వారా మాత్రమే జరపాలని సూచించారు. అనంతరం కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా నమోదు పూర్తి చేయాలని సూచించారు. పామాయిల్ సాగుకు రైతులను ప్రోత్సహించాలని, క్లస్టర్ వారీగా ఇచ్చిన టార్గెట్ ను సరిగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గురవాయిగూడెం గ్రామంలోని పెసర, పత్తి చేలను పరిశీలించారు. పత్తిలో ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. పెసరలో పొగాకు లద్దె పురుగు వ్యాప్తి ఉందని, నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారి వాణి, టెక్నికల్ ఏవో అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, పాల్గొన్నారు.

# మంజూరైన ఐటిఐ కాలేజీని ప్రధాన రహదారి వెంబటి నిర్మించండి.!!

**- మంత్రి పొంగిలేటిని కోరిన అఖిలపక్ష నాయకులు**

**తిరుమలాయపాలెం, జులై 03(ప్రభాతవార్త):**

తిరుమలాయపాలెం మండలంలో రూ.45 కోట్ల నిధులతో మంజూరైన ఐటిఐ కళాశాలను ఖమ్మం, వరంగల్ రహదారి వెంబటి ఉన్న 254 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో నిర్మించాలని, గురువారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని తన క్యాంప్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. దీనికి మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం ఆలోచన కూడా ప్రధాన రహదారి వెంబటి ఉన్న ప్రభుత్వ భూమిలోనే నిర్మించాలని ఆలోచిస్తుందని, తప్పకుండా అక్కడే



నిర్మిద్దామని హామీ ఇచ్చారని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి పాలేరు అసెంబ్లీ అధ్యక్షుడు వెన్నబోయిన.రమేష్, కార్యదర్శి కొమ్ము.పూలే, బిఆర్ఎస్ నాయకులు గుగ్గిళ్ళ.అశోక, గద్దల.మన్మధరావు, ఎం.ఎస్.పి, ఎమ్.ఆర్.పి.ఎస్ మండల నాయకులు పగిడిపల్లి.బాబు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ గోపాలకృష్ణ బదిలీ

**పినపాక ప్రభాతవార్త జులై 3:**

ఇటీవల బదిలీపై వచ్చిన మండల తాసిల్దార్ గోపాలకృష్ణ ను గుండాలకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల తాసిల్దార్ గా అనూషను నియమిస్తూ అయన ఉత్తర్వులు జారీ చేశారు.




# ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ డిమాండ్**

**నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త :**



జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాయగూడెం, చెరువుమాదారం, గువ్వలగూడెం, చెన్నారం, మంగాపురంతండా, నాచేపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ ను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో షేక్ రంజాన్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 50 మంది పిల్లలు ఉన్న దగ్గర తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ఆయన చెప్పారు విద్యార్థుల కోణంలో సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని, సర్దుబాటులో అక్రమాలకు తావివ్వకుండా వ్యవహరించాలని ఆయన అధికారులను కోరారు. ప్రభుత్వం జులై 2023 నుండి పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, కాలయాపన చేస్తే పోరాడాల్సిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్యాంపెయిన్ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జే.జ్యోతి, తొర్తి గురవయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ అరవింద్ కుమార్, వేణు, షరీఫ్ ,వెంకటరమణ, అరుణ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఏఎంసీ ఛైర్మన్

**నేలకొండపల్లి, జూలై 3 ప్రభాతవార్త :**

ఇటీవల కోనాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో గుత్తా నాగేశ్వరరావు మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేయూత కార్యక్రమంలో భాగంగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి సూచనల మేరకు గురువారం కోనాయిగూడెంలోని మృతుడి ఇంటికి నేలకొండపల్లి ఏఎంసీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెళ్ళి రూ.10వేలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య మైసా శంకర్ , రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, గుడిపాటి ముక్కంటి, కడియాల నరేష్ , కైలాసపు వెంకటేష్ , కొమ్మినేని పుష్పావతి,, తురక పాపయ్య,, కొమ్మినేని విజయబాబు ,జంగం లక్ష్మీనారాయణ, పెంటమల్ల పుల్లమ్మ, పగడాల సైదులు, బోయిన కొండలరావు, లింగన్న, బోయిన స్వామి, ఆనం వెంకటరెడ్డి, గుత్తా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి హెడ్ క్వార్టర్ అభివృద్ధి

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి రోడ్డుకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన**



**కూసుమంచి, జులై 3 (ప్రభాతవార్త) :** నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్ల నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ధర్మతండా గ్రామంలో రూ.36లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్ధిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు. కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో తాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఈఈ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడీఈ కొక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉధృతి అంచనాలను సమర్ధవంతంగా అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం**

**3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి**

**విపత్తుల సన్నద్ధతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూలై 03, ప్రభాతవార్త :** వరద ఉధృతి అంచనాలను సమర్ధవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్ధవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెట్టారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్ధం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు.విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇరిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహాసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 3 – ప్రభాతవార్త:** భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నిర్వహణ విధానాలు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించి వారికి అందుతున్న శిక్షణ, కల్పిస్తున్న సౌకర్యాలు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నాను. దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని,ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రంలో విద్యార్థుల నైపుణ్యాలను తీర్చిదిద్ది ప్రత్యేక పాఠశాల నుండి సాధారణ పాఠశాల కు పంపడానికి చేస్తున్న కృషికి సిబ్బందిని అభినందించారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైటర్ బస్తీ ప్రభుత్వ పాఠశాలను అకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 3 – ప్రభాతవార్త:** కొత్తగూడెం మండల పరిధిలోగల రైటర్బస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అకస్మికంగా సందర్శించారు. మొదట రైటర్ బస్తి పాఠశాలలో 3, 4 తరగతులు చదువుతున్న విద్యార్థుల పఠనా సామర్థ్యాలను, విద్యార్థులు రాసిన రాత పుస్తకాలను పరిశీలించారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది బోధన విధానాలను పరిశీలించారు. సామాగ్రి అంతా అందుబాటులో ప్రదర్శితంగా ఉండాలని సూచించారు. భవిత క్యాంపు అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.